FOR ADS.....
ఆకాంక్ష
CONTACT:
8333818121

TGTEL/25/A1964
# తొలి ఆకాంక్ష
తెలుగు సంచలన దిన పత్రిక

విలేకరులు కావలెను
ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్ , సూర్యాపేట, జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..
సంప్రదించండి...
8333818121
ఎడిటర్ పెనగొండ సతీష్
తొలి ఆకాంక్ష
akankshanews.com

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక :162 ఎడిటర్ : పెనగొండ సతీష్ పేజిలు : 08, వెల. 5రూ/ ఆదివారం- 01 - ఫిబ్రవరి - 2026

## కాలుష్య రహిత నగరంగా నెల్లూరును తీర్చిదిద్దుతాం



నెల్లూరును కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు రూ.11 కోట్ల 75 లక్షలతో రోడ్ల పనులు చేపట్టామని మంత్రి నారాయణ తెలిపారు.

మార్చి నెలాఖరుకల్లా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలిచ్చామని చెప్పారు.

నెల్లూరు, జనవరి 31: జిల్లా అభివృద్ధికి మరో అడుగు పడింది. నెల్లూరులో ఎండ్ టు ఎండ్ రోడ్ల పనులకు రూ.11 కోట్ల 75 లక్షలు మంజూరైనట్లు మంత్రి నారాయణ తెలిపారు. రూ.1.07 కోట్లతో చేపట్టిన తొలి విడత రోడ్డు పనులకు మంత్రి శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం రామిరెడ్డి కాలువ ఆధునికీకరణ పనులను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ.. నెల్లూరును కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు మొత్తం రూ.11 కోట్ల 75 లక్షలతో ఎండ్ టూ ఎండ్ రోడ్ల పనులు చేపట్టామని తెలిపారు. 96 ప్రాంతాల్లో ఈ పనులు జరుగుతున్నాయని.. మిగతా..2లో

## గగన్‌యాన్ కోసం 8 వేలకు పైగా ప్రయోగాలు



వ్యోమగాముల భద్రత దృష్ట్యా మానవరహిత రాకెట్ల ప్రయోగం

మొదటి ప్రయోగం మార్చిలో చేపట్టేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడి

రాకెట్‌లోని ప్రతి వ్యవస్థను పరిశీలిస్తున్నామన్న ఇస్రో ఛైర్మన్

ఢిల్లీ : తొలి మానవరహిత అంతరిక్ష ప్రయాణ మిషన్ 'గగన్‌యాన్'కు సిద్ధమవుతున్నామని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఛైర్మన్ నారాయణన్ తెలిపారు. క్షేత్రస్థాయిలో నిర్వహించిన 8 వేలకు పైగా ప్రయోగాలు సఫలమయ్యాయని తెలిపారు. వ్యోమగాముల భద్రత దృష్ట్యా మూడు మానవ రహిత రాకెట్‌లను ప్రయోగిస్తున్నట్లు తెలిపారు. మొదటి ప్రయోగం మార్చిలో చేపట్టేందుకు శాస్త్రవేత్తలు కృషి చేస్తున్నారని వెల్లడించారు. రాకెట్‌లోని ప్రతి వ్యవస్థను పరిశీలిస్తున్నామని, గగన్‌యాన్ మిషన్ విజయవంతం చేయడమే మిగతా..2లో

## బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులకు దీటుగా మన అభ్యర్థులు ఉండాలి



- అమెరికా నుంచి జూమ్ మీటింగ్‌లో పాల్గొన్న రేవంత్ రెడ్డి
- మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలన్న ముఖ్యమంత్రి
- అభ్యర్థుల ఎంపికలో నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని సూచన

హైదరాబాద్: బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులకు దీటుగా కాంగ్రెస్ అభ్యర్థులు ఉండాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ జూమ్ మీటింగ్ నిర్వహించింది. ఈ జూమ్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా నుంచే పాల్గొని పలు సూచనలు చేశారు. మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని సూచించారు. అభ్యర్థుల ఎంపికలో నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని అన్నారు. మిగతా..2లో

### మాకు చట్ట ప్రకారం నోటీసులు ఇవ్వలేదు

## జూబ్లీహిల్స్ ఏసీపీకి కేసీఆర్ లేఖ

- సిట్ నోటీసులపై నేతలు, న్యాయవాదులతో కేసీఆర్ సమాలోచనలు
- సిట్ విచారణకు కేసీఆర్ హాజరయ్యే అవకాశం జూబ్లీహిల్స్ ఏసీపీకి మాజీ సీఎం కేసీఆర్ లేఖ



హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం కేసులో సిట్ జారీ చేసిన నోటీసులపై మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆ పార్టీ నేతలు, లాయర్లతో ఎర్రవల్లిలో సమాలోచనలు చేశారు. కేటీఆర్, హరీశ్‌రావులు నిన్నటి నుంచి ఎర్రవల్లిలోనే ఉన్నారు. రేపటి సిట్ (ప్రత్యేక దర్యాప్తు బృందం) విచారణ అంశంపై చర్చిస్తున్నారు. జూబ్లీహిల్స్ ఏసీపీకి కేసీఆర్ లేఖ : ఫోన్ ట్యాపింగ్ కేసులో రేపు మధ్యాహ్నం 3 గంటలకు నందినగర్‌లోని నివాసంలో కేసీఆర్ విచారణకు హాజరయ్యే అవకాశం ఉంది. ఈ సందర్భంలో జూబ్లీహిల్స్ ఏసీపీకి కేసీఆర్ లేఖ రాశారు. తమకు చట్ట ప్రకారం నోటీసులు ఇవ్వలేదని అన్నారు. తనకు ఇచ్చిన నోటీసు అక్రమమని, నోటీసు ద్వారా తన గౌరవానికి భంగం కలిగించారని లేఖలో పేర్కొన్నారు. రేపు ఉదయం ఎర్రవల్లి నుంచి హైదరాబాద్ కు కేసీఆర్ రానున్నారు. నల్ల జెండాలతో నిరసనలు, ధర్నాలు : మరోవైపు రేపు శాంతియుత పద్ధతిలో నిరసనలకు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. సిట్, ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నిరసనలకు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. బైక్ ర్యాలీలు, నల్ల జెండాలతో నిరసనలు, ధర్నాలు, రాస్తారోకోలు చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా జిల్లాల నేతలు ఎక్కడికక్కడే నిరసన చేపట్టాలని ఆదేశించింది. హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ నేతలు, శ్రేణులు తెలంగాణ భవన్‌కు రావాలని సూచనలు చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలోని ఎర్రవల్లిలో తాను ఉంటున్న ఇంటికే వచ్చి విచారించాలన్న కేసీఆర్ విజ్ఞప్తిని ప్రత్యేక దర్యాప్తు బృందం తోసిపుచ్చిన విషయం తెలిసిందే. అక్కడకు రాలేమని చెబుతూ హైదరాబాద్ నగరంలోనే విచారణకు హాజరు కావాలని సిట్ స్పష్టం చేసింది. ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాద్ నందినగర్‌లోని నివాసంలో విచారణకు అందుబాటులో ఉండాలని నోటీసుల్లో పేర్కొంది. మిగతా..2లో

### మోదీ ప్రభుత్వంతో సయోధ్య

## కోరుకుంటున్నాం



- బడ్జెట్‌లో తెలంగాణకు నిధులు కేటాయించాలని విజ్ఞప్తి
- బీజేపీ ఎంపీలు రాష్ట్రానికి నిధులు వచ్చేలా కృషి చేయాలని సూచన
- బడ్జెట్‌లో తెలంగాణకు న్యాయం జరగాలన్న పొన్నం ప్రభాకర్

ఢిల్లీ : కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వంతో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం సయోధ్య కోరుకుంటోందని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. వచ్చే కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు కేంద్రం నిధులు కేటాయించేలా రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎంపీలు కృషి చేయాలని సూచించారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, బడ్జెట్‌లో తెలంగాణకు న్యాయం జరగాలని ఆకాంక్షించారు. బడ్జెట్‌లో రాష్ట్రానికి ఏమేం కావాలో ఎప్పటి నుంచో అడుగుతున్నామని అన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో రైలుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని కోరుతున్నామని అన్నారు. తెలంగాణ పట్ల ప్రధాని నరేంద్ర మోదీ చిన్నచూపు చూస్తున్నారని ఆరోపించారు. గతంలో తెలంగాణ పుట్టుకనే మిగతా..2లో

## సొంతగడ్డపై సంజు శాంసన్ ఎలా ఆడతాడో చూడాలనుకుంటున్నా



2

- టీమిండియా, న్యూజిలాండ్ మధ్య 5 మ్యాచ్ ల టీ20 సిరీస్
- నేడు చివరి మ్యాచ్ తిరువనంతపురం వేదికగా పోరు
- ఇటీవల కాలంలో ఫామ్ కోల్పోయిన సంజు శాంసన్
- టీమిండియాకు మద్దతుగా స్టేడియంకు వస్తున్నానని థరూర్ వెల్లడి

### బంగాల్‌లో టీఎంసీ సర్కార్ ఉంటే

## దేశానికే ముప్పు

- బరాక్‌పుర్ సభలో హోంమంత్రి అమిత్ షా
- ఓట్ల కోసం దేశ భద్రతను తాకట్టు పెడుతున్నారని ఆరోపణ
- కోర్టు చెప్పినా బీఎస్ఎఫ్‌కు భూమి ఇవ్వడం లేదు
- అవినీతి మంత్రులకు టికెట్లు ఇవ్వొద్దని సవాల్



ఢిల్లీ : బంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా శనివారం తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బంగాల్‌లో టీఎంసీ ప్రభుత్వం 'చొరబాటుదారులకు ఆశ్రయం' కల్పిస్తోందని, కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం దేశ భద్రతనే పణంగా పెడుతోందని ఆయన మండిపడ్డారు. ఉత్తర 24 పరగణాల జిల్లా బరాక్‌పుర్‌లో జరిగిన బీజేపీ కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగించారు. మిగతా..2లో

### శాసనసభాపక్షనేతగా సునేత్ర పవార్

## 'మహా' డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారం

- సమావేశమైన ఎన్‌సీపీ శాసనసభాపక్షం
- ఎన్ సీపీ శాసనసభాపక్ష నేతగా ఎన్నికైన సునేత్రా పవార్
- మహారాష్ట్రకు తొలి మహిళా ఉపముఖ్యమంత్రి కానున్న సునేత్రా పవార్



సీపీ అధినేత, దివంగత అజిత్ పవార్ సతీమణి, రాజ్యసభ ఎంపీ సునేత్రా పవార్ మహారాష్ట్ర తొలి మహిళా ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసేందుకు రంగం సిద్ధమైంది. సాయంత్రం 5 గంటలకు ఆమె ప్రమాణం చేయనున్నారని అధికార వర్గాలు తెలిపాయి. శనివారం తెల్లవారుజామున బారామతి నుంచి ముంబయి చేరుకున్న సునేత్రా పవార్‌ను ఆ పార్టీ నేతలు ప్రఫుల్ పటేల్, సునీల్ తట్కరేలు సునేత్రా పవార్‌ను కలిశారు. ఆ తర్వాత మధ్యాహ్నం జరిగిన శాసనసభాపక్ష సమావేశంలో సునేత్రా పవార్‌ను ఎన్‌సీపీ నేతగా ఎన్నుకున్నారు. 2024 వరకు రాజకీయాలకు దూరంగా ఉన్న సునేత్రా పవార్ గతేడాది జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ఎన్ సీపీ తరఫున బారామతి నుంచి పోటీ చేసి ఎన్ సీపీ-ఎస్ పీ వర్గం అధినేత శరద్ పవార్ కుమార్తె సుప్రియాసూలే చేతిలో ఓడిపోయారు. ఆ తర్వాత ఎన్ సీపీ తరఫున రాజ్యసభకు ఎన్నికయ్యారు. మిగతా..2లో

## సీఎం చంద్రబాబుపై అంబటి అసభ్యపదజాలం



2

- రెచ్చిపోయిన అంబటి రాంబాబు
- చంద్రబాబుపై అసభ్యపదజాలం
- అంబటిపై టీడీపీ నేతల ఆగ్రహం
- క్షమాపణలు చెప్పాలని డిమాండ్

అమరావతి : తిరుమల నెయ్యి కల్తీపై గుంటూరులో టీడీపీ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ కాసేపు ఉద్రిక్తతకు కారణమైంది. గోరంట్లలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద మహాపాపం పేరుతో టీడీపీ నేతలు ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఈ ఫ్లెక్సీని తొలగించాలని లేకుంటే తామే తొలగిస్తామని వైఎస్సార్సీపీ నేత అంబటి రాంబాబు శుక్రవారం చెప్పారు. ఈ క్రమంలో ఉదయం గోరంట్ల వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అంబటి ఫ్లెక్సీ వద్దకు వస్తామని

## హార్వర్డ్‌లో 'స్టూడెంట్' రేవంత్‌రెడ్డి.. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌తో ప్రపంచ వేదికపై గర్జన..

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి హార్వర్డ్ యూనివర్సిటీ సందర్శన సందర్భంగా విద్యార్థులు, ప్రొఫెసర్లతో, ఇతర డెలిగేషన్లతో చివరి రోజు వివిధ అంశాలపై చర్చలు జరిపారు.

తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ప్రతిపాదించడంలో విద్యార్థులు తెలంగాణ అభివృద్ధికి దోహదపడాలని, ఈ విజన్‌ను ప్రపంచవ్యాప్తంగా బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని సీఎం పిలుపునిచ్చారు..



మిగతాది 2లో

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హార్వర్డ్ విశ్వవిద్యాలయ పర్యటన ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలిచింది. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో ఉండి కూడా.. ఒక విద్యార్థిలా మారి ఆయన నేర్చుకున్న తీరు, అక్కడి విద్యార్థులతో ఆయన జరిపిన సంభాషణలు ఆసక్తికరంగా మారాయి. అమెరికాలోని ప్రతిష్టాత్మక హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన దిగ్విజయంగా ముగిసింది. 'లీడర్‌షిప్ ఇన్ ది 21st సెంచరీ' అనే ఎగ్జిక్యూటివ్ లీడర్‌షిప్ ప్రోగ్రామ్‌ను పూర్తి చేసిన సీఎం, చివరి రోజున హార్వర్డ్, కొలంబియా యూనివర్సిటీలకు చెందిన భారతీయ విద్యార్థులతో సుదీర్ఘంగా సమావేశమయ్యారు.

### విద్యార్థులతో ముఖాముఖి..

నాయకత్వంపై విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సీఎం తనదైన శైలిలో సమాధానమిచ్చారు.

### కేజీహెచ్ వైద్యుల నిర్లక్ష్యంతో బిడ్డను కోల్పోయానంటూ

## మహిళ ఆవేదన

- విశాఖ విమానాశ్రయంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు ఫిర్యాదు
- బాధ్యులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరిన బాధితురాలు
- సోమవారం నాడు సచివాలయానికి రావాలని కుటుంబానికి ఆహ్వానం



అమరావతి : విశాఖపట్నం కింగ్ జార్జ్ హాస్పిటల్ (కేజీహెచ్) వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా గర్భంలోనే తన శిశువు మృతి చెందిందని ఓ మహిళ చేసిన ఫిర్యాదుపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెంటనే స్పందించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, తనలాంటి పరిస్థితి మరెవరికీ రాకుండా చూడాలని ఆ మహిళ కన్నీటితో వేడుకుంది. ఆమె వేదనకు చలించిన పవన్ కల్యాణ్, బాధిత కుటుంబాన్ని సోమవారం సచివాలయంలోని తన కార్యాలయానికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. మిగతా..2లో

### మొదటి పేజి తరువాయి

## హార్వర్డ్‌లో ‘స్టూడెంట్‘ రేవంత్‌రెడ్డి.. ‘తెలంగాణ రైజింగ్ 2047‘ విజన్‌తో ప్రపంచ వేదికపై గర్జన..

‘మీకు నాయకత్వ పాఠాలు చెప్పడానికి ఇక్కడ ప్రొఫెసర్లే ఉత్తమ గురువులు. నేను కేవలం నా అనుభవాలను పంచుకోవడానికి వచ్చాను. బోధన కంటే సంభాషణ ద్వారానే ఎక్కువ నేర్చుకోవచ్చు’ అని సీఎం స్పష్టం చేశారు. భారతదేశం, తెలంగాణ భవిష్యత్తుపై తాను చాలా ఆశాజనకంగా ఉన్నానని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మన దేశం కీలక పాత్ర పోషించబోతోందని సీఎం రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

‘తెలంగాణ రైజింగ్ 2047‘ విజన్..

సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మక ‘తెలంగాణ రైజింగ్ 2047‘ విజన్ డాక్యుమెంట్‌ను విద్యార్థులకు వివరించారు. 2034 నాటికి వన్ ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తెలంగాణ ఎదగడమే లక్ష్యమని వివరించారు. పర్యావరణ పరిరక్షణతో కూడిన పారిశ్రామికాభివృద్ధి, రైతులకు భరోసా, మహిళా సాధికారత అంశాలపై విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సీఎం వివరణాత్మక సమాధానాలు ఇచ్చారు. హార్వర్డ్ వంటి అంతర్జాతీయ వేదికలపై చదువుతున్న విద్యార్థులు తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సీఎం పిలుపునిచ్చారు.

## ఇ-సైకిళ్లపై భారీ రాయితీ.. గిన్నిస్ రికార్డుతో ఏపీ సర్కార్ కొత్త చరిత్ర

ఈ ఒప్పందం ప్రకారం, రూ.35,000 విలువైన ఒక్కో ఇ-సైకిల్‌పై ప్రభుత్వం రూ.10,000 రాయితీ కల్పిస్తోంది. దీంతో ప్రజలు కేవలం రూ.25,000 చెల్లించి ఈ సైకిల్‌ను సొంతం చేసుకోవచ్చు. ఒక్కసారి ఛార్జింగ్ చేస్తే ఈ సైకిల్ 40 కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తుందని అధికారులు తెలిపారు. విశేషమేమిటంటే ఈ సైకిళ్లను కుప్పంలోనే ఇ-మోటరాడ్ సంస్థ అసెంబుల్ చేస్తోంది. సీఎం చంద్రబాబు తన సొంత నియోజకవర్గమైన కుప్పంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఈ సైకిళ్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా తూంసీలోని ప్రజావేదిక వద్దకు ఆయన దాదాపు 3 కిలోమీటర్ల దూరం ఇ-సైకిల్‌పై ర్యాలీగా చేరుకున్నారు. అనంతరం గిన్నిస్ రికార్డు సాధించినందుకు గాను చిత్తూరు జిల్లా కలెక్టర్‌కు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ధృవీకరణ పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, కుప్పం ఒక కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టిందని అన్నారు. “ఎన్నికల్లో సైకిల్‌కు ఓటేశారు, అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించాం“ అని పేర్కొన్నారు. ఇ-సైకిళ్లకు పైసా ఖర్చు లేకుండా ఇంట్లోనే ఛార్జింగ్ చేసుకోవచ్చని, రాబోయే రోజుల్లో మరిన్ని ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు.

## కేజీహెచ్ వైద్యుల నిర్లక్ష్యంతో బిడ్డను కోల్పోయానంటూ మహిళ ఆవేదన

వివరాల్లోకి వెళితే, శుక్రవారం రాత్రి తన విశాఖ పర్యటన ముగించుకుని తిరిగి వెళుతున్న సమయంలో విమానాశ్రయంలో పట్నాల ఉమాదేవి అనే మహిళ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను కలిశారు. గత ఏడాది డిసెంబర్ మొదటి వారంలో ప్రసవం కోసం తాను కేజీహెచ్‌లో చేరానని, అప్పటి నుంచి వైద్యులు, సిబ్బంది తన పట్ల అత్యంత నిర్లక్ష్యంగా, అమానవీయంగా ప్రవర్తించారని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. “కాన్పుకు ఇచ్చిన గడువు ముగిసిపోయిందని చెప్పినా వారు పట్టించుకోలేదు. సాధారణ ప్రసవం పేరుతో నన్ను నరకయాతనకు గురిచేశారు. నా పరిస్థితి ఆందోళనకరంగా ఉందని కుటుంబ సభ్యులు పదేపదే చెప్పినా వినలేదు. పైగా మాపై తీవ్ర పదజాలంతో దూషించారు. ప్రసవ సమయంలో ఒకరు నా గుండెలపైకి ఎక్కి కూర్చొని నొప్పితో విలవిల్లాడుతున్నా కనికరించలేదు“ అని ఉమాదేవి ఆవేదన వ్యక్తం చేశారు. సరైన సమయంలో సిజేరియన్ చేయకపోవడం వల్లే తాను మృత శిశువుకు జన్మనివ్వాల్సి వచ్చిందని ఆమె వాపోయారు. కేజీహెచ్ సిబ్బంది తీరు వల్ల తనకు శారీరక హింసతో పాటు జీవితాంతం మరిచిపోలేని మానసిక వేదన మిగిలిందని ఆమె కన్నీటిపర్యంతమయ్యారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె ఉప ముఖ్యమంత్రిని కోరారు. ఉమాదేవి ఆవేదనను ఓపికగా విన్న పవన్ కల్యాణ్ వెంటనే చలించిపోయారు. ఆమెకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ విషయంపై పూర్తి వివరాలు తెలుసుకుని, తగిన న్యాయం చేసేందుకు ఆమెను, ఆమె కుటుంబ సభ్యులను తన కార్యాలయానికి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ ఘటనపై వైద్యారోగ్య శాఖ అధికారులతో కూడా మాట్లాడతానని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిసింది.

## కాలుష్య రహిత నగరంగా నెల్లూరును తీర్చిదిద్దుతాం

మార్చి ఆఖరుకల్లా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలిచ్చామని పేర్కొన్నారు. నగరంలో శుభ్రత పెంపొందించేందుకు 28 స్వీపింగ్ మిషన్లను కేటాయించామని, రూ.20 కోట్లతో మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నామని మంత్రి నారాయణ వివరించారు. ముంపు ముప్పు నుంచి నెల్లూరును తప్పించేందుకు మాస్టర్ ప్లాన్‌తో ముందుకెళ్తున్నామని.. నగరాన్ని గ్రీన్ సిటీగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఎవరికీ ఇబ్బంది కలగకుండా రామిరెడ్డి కాలువ ఆధునికీరణ పనులను చేస్తున్నామని.. ఎవరికైనా నష్టం జరిగితే వెంటనే ప్రత్యామ్నాయం చూపిస్తామని తెలిపారు. అయితే కొంతమంది దీన్ని రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. అభివృద్ధిని అడ్డుకునే వారికి ప్రజలే బుద్ధి చెప్పాలని, కుట్ర రాజకీయాలను తిప్పికొట్టాలని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## మోదీ ప్రభుత్వంతో సయోధ్య కోరుకుంటున్నాం

ఆయన అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి ఏమీ అడగబోమని గత బీఆర్ఎస్ ప్రభుత్వం అహంకారం ప్రదర్శించిందని, తాము మాత్రం సఖ్యత కోరుకుంటున్నామని అన్నారు. బడ్జెట్‌లో తమ ప్రతిపాదనలకు కేంద్రం అంగీకరించాల్సిందేనని స్పష్టం చేశారు. భారత ఫ్యూచర్ సిటీకి కేంద్రం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో నిలిచిపోయిన ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం తెలపాలని అన్నారు.

## బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులకు దీటుగా మన అభ్యర్థులు ఉండాలి

ప్రతి డివిజన్, ప్రతి వార్డు గెలుపు మనకు ముఖ్యమే అన్నారు. రెబల్స్ విషయంలో మాట్లాడి స్వయంగా సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. పార్టీ బలహీనంగా ఉన్న మున్సిపాలిటీలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు, మంత్రుల మధ్య అంతరం లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు, పార్టీ సీనియర్ నాయకులు, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు.

## సొంతగడ్డపై సంజు శాంసన్ ఎలా ఆడతాడో చూడాలనుకుంటున్నా

ఢిల్లీ : న్యూజిలాండ్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా శనివారం గ్రీన్‌ఫీల్డ్ స్టేడియంలో జరగనున్న చివరి మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా కేరళ క్రికెటర్, స్థానిక హీరో సంజూ శాంసన్ సొంతగడ్డపై ఆడనుండటంతో అభిమానుల ఉత్సాహం రెట్టింపు అయింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్, సంజూ ఆటను చూసేందుకు తాను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని తెలిపారు. ఐఏఎన్ఎస్ వార్తా సంస్థతో మాట్లాడుతూ, “సొంత ప్రేక్షకుల మధ్య సంజూ ఆడటాన్ని చూడటం చాలా థ్రిల్లింగ్‌గా ఉంటుంది. అతని కెరీర్‌లో, అభిమానులమైన మా అందరికీ ఇది ఒక ముఖ్యమైన క్షణం“ అని థరూర్ అభిప్రాయపడ్డారు. ఈ సిరీస్‌లో పరుగులు చేయడానికి ఇబ్బంది పడుతున్న సంజూకు ఈ మ్యాచ్ చాలా కీలకమని ఆయన పేర్కొన్నారు. మ్యాచ్ టికెట్లన్నీ అమ్ముడైపోవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. “భారత్‌లోని అద్భుతమైన స్టేడియంలలో ఇదీ ఒకటి. టికెట్లన్నీ అమ్ముడయ్యాయని తెలిసి చాలా ఉత్సాహంగా ఉంది“ అని అన్నారు. గత మ్యాచ్‌లో న్యూజిలాండ్ చేతిలో భారత్ 50 పరుగుల తేడాతో ఓడిపోయినందున, ఈ మ్యాచ్ గెలిచి ప్రతీకారం తీర్చుకోవాలని థరూర్ ఆకాంక్షించారు.

## గగన్‌యాన్ కోసం 8 వేలకు పైగా ప్రయోగాలు

అంతిమ లక్ష్యమని పేర్కొన్నారు. రెండో మానవరహిత రాకెట్ ప్రయోగం ఈ ఏడాది చివరలో ఉంటుందని తెలిపారు. భారత వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపే లక్ష్యంతో ఇస్రో ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ మిషన్ చేపట్టగా, ఈ ప్రాజెక్టు తుది దశకు చేరిందని అన్నారు. మానవ సహిత స్పేస్ మిషన్‌లో భాగంగా మార్చిలో వ్యోమమిత్ర రోబోను అంతరిక్షంలోకి పంపనున్నారు. కాగా, 2027లో చేపట్టనున్న గగన్‌యాన్ మిషన్ కోసం వాయుసేనకు చెందిన గ్రూప్ కెప్టెన్లు ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, అంగద్ ప్రతాప్, అజిత్ కృష్ణన్, వింగ్ కమాండర్ శుభాంశు శుక్లా ఎంపికైన విషయం తెలిసిందే.

## పోలవరం-నల్లమలసాగర్‌ను ఎజెండాలో చేర్చడానికి వీల్లేదు

అమరావతి : పోలవరం-నల్లమలసాగర్ అంశాన్ని ఎజెండాలో చేర్చేందుకు వీల్లేదని, ఏపీ ప్రతిపాదనను కేంద్రం పరిశీలిస్తే ఎగువన వరద నీటిని మళ్లించే ప్రాజెక్టును తాము సైతం చేపడతామని రాష్ట్రప్రభుత్వం స్పష్టం చేసింది. తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాల పరిష్కారానికి కేంద్రం ఏర్పాటు చేసిన కమిటీ తొలి సమావేశం దిల్లీలో జరిగింది. పోలవరం-నల్లమలసాగర్‌ను అనుమతించేది లేదన్న తెలంగాణ, కృష్ణా బేసిన్ పరిధిని అనుసరించి నీటి వాటాను పెంచాల్సి ఉందని కోరింది. వారంలోగా ఇరు రాష్ట్రాలు ఎజెండా పంపాలన్న కేంద్ర కమిటీ, 15 రోజుల్లో తదుపరి భేటీ తేదీని ఖరారు చేస్తామని తెలిపింది. కమిటీ తొలి సమావేశం : తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాల పరిష్కారానికి కేంద్రం ఏర్పాటు చేసిన కమిటీ తొలి సమావేశం

# బంగాల్‌లో టీఎంసీ సర్కార్ ఉంటే దేశానికే ముప్పు

### మొదటి పేజి తరువాయి

‘మా, మట్టి, మనుష్‘ (అమ్మ, మట్టి, మనిషి) నినాదంతో అధికారంలోకి వచ్చిన మమత పాలనలో, నేడు ఆ మూడూ ప్రమాదంలో పడ్డాయని ఆయన ఎద్దేవా చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మమత ప్రభుత్వం కూలిపోవడం ఖాయమని, దేశ రక్షణ కోసం బంగాల్‌లో బీజేపీ జెండా ఎగరడం అత్యవసరమని అమిత్ షా తేల్చిచెప్పారు.

‘మా, మట్టి, మనుష్‘, అన్నీ ప్రమాదంలోనే!

మమత బెనర్జీ స్లోగన్‌ను ఉదహరిస్తూ అమిత్ షా విశ్లేషించారు. “మమత దీదీ ‘మా, మట్టి, మనుష్‘ నినాదంతో అధికారంలోకి వచ్చారు. కానీ నేడు బంగాల్‌లో ఈ మూడూ సురక్షితంగా లేవు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదు. వారికి భద్రత కరవైంది. బంగాల్ నేలను చొరబాటుదారులు మింగేస్తున్నారు. ఇక్కడి సామాన్య ప్రజలు మమత సిండికేట్ ఆగడాలతో, దోపిడీలతో నలిగిపోతున్నారు“ అని షా విమర్శించారు. అమిత్ షా తన ప్రసంగంలో చొరబాట్ల అంశాన్ని ప్రధానంగా లేవనెత్తారు. ఇది కేవలం రాష్ట్ర సమస్య కాదని స్పష్టం చేశారు.“బంగాల్‌లో చొరబాటుదారులు యథేచ్ఛగా వస్తున్నారు. ఇది ఇప్పుడు కేవలం బంగాల్ సమస్య కాదు, మొత్తం దేశ భద్రతకే ముప్పుగా మారింది. సరిహద్దుల్లో కంచె వేయడానికి భూమి ఇవ్వాలని కోర్టులు ఆదేశించాయి. అయినా సరే మమత ప్రభుత్వం సరిహద్దు భద్రతా దళానికి భూమి ఇవ్వడం లేదు. ఉద్దేశపూర్వకంగానే



అడ్డుకుంటున్నారు. ఎందుకంటే ఆ చొరబాటుదారులు టీఎంసీకి ఓటు బ్యాంకుగా మారారు“ అని అన్నారు. “రాష్ట్రంలోని పోలీసులు, అధికారులు అక్రమ వలసదారులను అడ్డుకోవడం లేదు. నకిలీ పత్రాలు సృష్టించి వారిని దేశమంతటా పంపిస్తున్నారు. దీనివల్ల దేశంలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతున్నాయి.“ అని ఆరోపించారు.

రావణుడిలా అహంకారం

మమత బెనర్జీ తీరును రామాయణంలోని రావణుడితో పోల్చుతూ షా వ్యాఖ్యలు చేశారు. “రాముడు సముద్రంపై వారధి కడుతున్నప్పుడు, ఈ భూమ్మీద నన్ను ఓడించేవారే లేరని రావణుడు అహంకరించి అనుకున్నాడు. కానీ ఏం జరిగిందో అందరికీ తెలుసు. మమత జీ, మీరు కూడా అలాగే అనుకుంటున్నారు. కానీ ఈసారి బీజేపీ సునామీని ఆపలేరు. వచ్చే ఎన్నికల్లో మాకు 50 శాతానికి పైగా ఓట్లు వస్తాయి. భారీ మెజారిటీతో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుంది“ అని జోస్యం చెప్పారు. “కేంద్ర ప్రభుత్వం వందేమాతరం 150వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరపాలని నిర్ణయించింది. కానీ పార్లమెంటులో దీనిపై చర్చను టీఎంసీ ఎంపీలు అడ్డుకున్నారు. కేవలం చొరబాటుదారులను సంతోషపెట్టడానికే మమత ఇలా చేస్తున్నారు. వందేమాతరాన్ని వ్యతిరేకించడం అంటే మోదీని వ్యతిరేకించడం కాదు, బంగాల్‌ను, భారతదేశ గౌరవాన్ని అవమానించడమే“ అని మండిపడ్డారు.

అవినీతి మంటలు

బంగాల్‌లో అవినీతి ఏ స్థాయికి చేరిందో చెప్పడానికి ఇటీవలి అగ్నిప్రమాదాన్ని షా ఉదహరించారు. “ఇటీవల ఆనందాపుర్‌లోని మోమో ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం జరిగింది. అది ప్రమాదం కాదు, మమత సర్కార్ అవినీతి ఫలితం. ఆ ఫ్యాక్టరీ యజమానులను ఇప్పటివరకు ఎందుకు అరెస్టు చేయలేదు? వారు అధికార పార్టీకి సన్నిహితులు కాబట్టే వదిలేశారా? అసలు బంగాల్‌లో పరిపాలన ఉందా?“ అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో అవినీతి మచ్చున్న మంత్రులకు టికెట్లు ఇవ్వొద్దని సవాల్ విసిరారు. టీఎంసీ బెదిరింపులకు మతువా నమశూద్ర వర్గాలు భయపడొద్దని షా ధైర్యం చెప్పారు. వారి ఓటు హక్కును ఎవరూ లాక్కోలేరని భరోసా ఇచ్చారు. బంగాల్‌లో ‘దేశభక్తుల ప్రభుత్వాన్ని‘ స్థాపించడానికి ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## శాసనసభాపక్షనేతగా సునేత్ర పవార్ – ‘మహా‘ డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారం

### మొదటి పేజి తరువాయి

మరోవైపు, ఎన్‌సీపీ మహారాష్ట్ర యూనిట్ చీఫ్ సునీల్ తట్కరే మీడియాతో మాట్లాడారు. తమ పార్టీ నాయకులు, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్‌ను కలిసి సునేత్ర పవార్‌ను శాసనసభాపక్ష నాయకురాలిగా నియమిస్తూ జారీ చేసిన లేఖను అందజేస్తారని పేర్కొన్నారు. శాసనసభాపక్ష సమావేశం మధ్యాహ్నం 2 గంటలకు జరగిందని, ఆ సమావేశంలో ఆమెను నాయకురాలిగా ప్రకటించామని చెప్పారు. మరోవైపు, ఎమ్మెల్యేల పార్టీ సమావేశానికి ముందు, ఎన్‌సీపీ నాయకులు ప్రఫుల్ పటేల్, సునీల్ తట్కరే దివంగత అజిత్ పవార్ అధికారిక నివాసంలో సునేత్ర పవార్‌ను కలిశారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితిపై ఆమెతో చర్చలు జరిపారు. శాసనసభాపక్ష సమావేశానికి ముందు ఎన్‌సీపీ నాయకులు దివంగత అజిత్ పవార్‌కు నివాళు లర్పించారు.

### అలాంటి పరిస్థితుల్లోనూ వారు అవకాశాల కోసం చూస్తున్నారు!

ఇదిలా ఉండగా, శివసేన నాయకుడు సంజయ్ రౌత్ అధికార బీజేపీపై విమర్శలు గుప్పించారు. ఎన్‌సీపీ అధినేత, మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ మరణంలోనూ బీజేపీ అవకాశాల కోసం చూస్తోందని ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. అజిత పవార్ భార్య సునేత్రా పవార్ ఉపముఖ్యమంత్రిగా ప్రమాణం చేసే ప్రస్తావనపై మట్లాడానికి ఆయన నిరాకరించారు. “అజిత్ పవార్ సంతాప దినాలతో బీజేపీకి సంబంధం లేదు. వారు అంతటి బాధాకరమైన పరిస్థితిలో ఉన్నా, వారు మాత్రం అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారు. ఈ విషయం గురించి మాట్లాడానికి ఇది సరైన సమయం కాదు. సంతాప దినాలు ముగిసిన తర్వాత నేను ఈ విషయం గురించి చర్చిస్తాను.“ అని సంజయ్ రౌత్ పేర్కొన్నారు. మరోవైపు, ఉప ముఖ్యమంత్రి విషయంపై శరద్ పవార్ చేసిన వ్యాఖ్యల గురించి విలేకరి ప్రశ్నించారు. ఆ సమాచారం కేవలం బీజేపీ అగ్రనాయకులు లేదా ఎన్ సీపీ నాయకులకు తెలిసి ఉండవచ్చని ఆయన చెప్పారు.

### విలీనానికి అజిత్ అనుకూలంగా ఉండేవారు!

అంతకుముందు, ఎన్ సీపీ నాయకుడు అజిత్ పవార్ ఆకస్మిక మరణం నేపథ్యంలో మహారాష్ట్ర రాజకీయాల్లో తదుపరి పరిణామాలపై తీవ్ర చర్చ నడిచింది. ఈ క్రమంలో అజిత్ పవార్ చిన్నాన్న శరద్ పవార్ స్పందించారు. ఎన్ సీపీ రెండు వర్గాలు విలీనానికి అజిత్ అనుకూలంగా ఉండేవారని గుర్తుచేసుకున్నారు. అయితే, విలీనంపై



అంతకుముందే చర్చలు జరిగాయని, ఫిబ్రవరి 12న రెండు వర్గాలు కలిసిపోవాలని అజిత్ కోరుకున్నాడని వెల్లడించారు. కానీ, దురదృష్టవశాత్తూ విమాన ప్రమాదంతో ఆ చర్చలు ఆగిపోయాయని వ్యాఖ్యానించారు. మహారాష్ట్రలో అధికారిక కూటమి మహాయుతిలో ఎన్ సీపీ భాగం. ఇప్పుడు అజిత్ పవార్ స్థానంలో సునేత్ర డిప్యూటీ సీఎంగా ప్రమాణం చేస్తే ఆ పదవిని చేపట్టిన తొలి మహిళగా ఆమె నిలుస్తారు. శనివారం సాయంత్రం కార్యక్రమం జరగనుందని, ఇందులో ఎన్ సీపీ (ఎస్‌పీ) నేత శరద్ పవార్, ఆయన కుమార్తె సుప్రియా సూలే పాల్గొనకపోవచ్చని సమాచారం.

# సీఎం చంద్రబాబుపై అంబటి అసభ్యపదజాలం

### మొదటి పేజి తరువాయి

ప్రకటించారు. విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు శనివారం ఉదయం ఫ్లెక్సీ వద్దకు భారీగా చేరుకున్నారు. గొడవ జరిగే అవకాశం ఉందని భావించిన పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అంబటి రాంబాబును ఫ్లెక్సీ వద్దకు రావొద్దని కోరారు. అయితే ఆలయంలో పూజల తర్వాత రాంబాబు ఆ మార్గంలో వెళ్తుండగా టీడీపీ శ్రేణులు అడ్డుకున్నాయి. రాంబాబు వాహనం దిగేందుకు ప్రయత్నించగా పోలీసులు వారించారు. ఆగ్రహంతో ఊగిపోయిన అంబటి రాంబాబు ముఖ్యమంత్రి చంద్రబాబును తీవ్ర అసభ్య పదజాలంతో దూషించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో అంబటి రాంబాబును పోలీసులు అక్కడి నుంచి పంపించి వేశారు.

### సీఎం చంద్రబాబుపై అంబటి అసభ్యపదజాలం - ఎస్పీకి టీడీపీ నేతల ఫిర్యాదు

చంద్రబాబుపై అంబటి రాంబాబు వ్యాఖ్యలను రాష్ట్రవ్యాప్తంగా కూటమి నేతలు ఖండించారు. బరితెగించి మాట్లాడిన అంబటి రాంబాబు చంద్రబాబుకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అంబటి రాంబాబుపై గుంటూరు జిల్లా ఎస్పీకి టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. టీడీపీ నేతల ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు. అంబటి రాంబాబు ఇంటి వద్ద ఉద్రిక్తత నెలకొంది. అంబటి ఇంటిపై టీడీపీ



శ్రేణులు రాళ్లు రువ్వారు. కిటికీ అద్దాలు, పూలకుండీలు ధ్వంసం చేశారు. టీడీపీ మహిళా కార్యకర్తలు కోడిగుడ్లు విసిరి నిరసన తెలుపుతున్నారు. అంబటి వెంటనే క్షమాపణలు చెప్పాలని మహిళా కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. నవభారతనగర్ లోని అంబటి ఇంటి వద్ద పోలీసులు మోహరించారు. అంబటి ఇంటి వద్ద టీడీపీ శ్రేణులు ఆందోళనకు దిగారు. టీడీపీ మహిళలను వెనక్కి వెళ్లాలని పోలీసులు కోరారు. వైఎస్సార్సీపీ నాయకులు తీరు చూస్తుంటే: వైఎస్సార్సీపీ నేత అంబటి రాంబాబు బరితెగించి మాట్లాడుతున్నారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ధ్వజమెత్తారు. అంబటి మాటలు క్షమించరాని నేరమని, సభ్యసమాజం సహించకూడదన్నారు. వైఎస్సార్సీపీ నాయకుల భాష, రెచ్చగొడుతున్న తీరు చూస్తుంటే ప్రజాజీవితంలో ఉండడానికే అర్హులు కాదని అన్నారు. భవిష్యత్తులో ఎవరూ బూతులు మాట్లాడకుండా సుమోటోగా కేసు నమోదు చేసి అధికారులు చర్యలు తీసుకోవాలని దేవినేని ఉమామహేశ్వరరావు కోరారు. జగన్ అండ్ కో కుట్రలు పన్నుతున్నారు: ముఖ్యమంత్రి చంద్రబాబుపై అంబటి రాంబాబు వ్యాఖ్యలను మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తీవ్రంగా ఖండించారు. సభ్య సమాజం సిగ్గుపడేలా అంబటి వ్యాఖ్యలు ఉన్నాయని మండిపడ్డారు. ఎన్నికల్లో వైఎస్సార్సీపీకి ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టినా ఆ పార్టీ నేతల్లో ఎలాంటి మార్పు లేదని ధ్వజమెత్తారు. కమిషన్లకు కక్కుర్తి పడి పవిత్రమైన శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ చేసి ఇంకా సిగ్గు లేకుండా బుకాయిస్తారా అని ప్రశ్నించారు. గొడవలు రాజేసి రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కల్పించేందుకు జగన్ అండ్ కో కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. వైఎస్సార్సీపీ నేతలు నోరు అదుపులో పెట్టుకోవాలి, లేకుంటే ప్రజలే తరిమి కొడతారని మంత్రి హెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పరిస్థితి: చంద్రబాబు తండ్రిని ఉద్దేశించి అంబటి చేసిన వ్యాఖ్యలు దుర్మార్గమని మంత్రి పార్థసారథి అన్నారు. అంబటి రాంబాబు వ్యాఖ్యలను తీవ్రంగా వ్యతిరేకించారు. అంబటి వ్యాఖ్యలు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పరిస్థితి ఉందని మంత్రి పేర్కొన్నారు. అంబటి రాంబాబు బేషరతుగా చంద్రబాబుకు క్షమాపణలు చెప్పాలని మంత్రి హెచ్చరించారు. చట్టపరమైన చర్యలు తీసుకోవాలి: ముఖ్యమంత్రి చంద్రబాబును ఉద్దేశించి అంబటి రాంబాబు ఉపయోగించిన అసభ్య పదజాలంపై టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ధ్వజమెత్తారు. శునకం లాంటి వాళ్లు అసభ్య పదజాలంతో మొరిగినా చంద్రబాబు ఔన్నత్యాన్ని తాకలేరని అన్నారు. అంబటి రాంబాబు లాంటి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మాకు చట్ట ప్రకారం నోటీసులు ఇవ్వలేదు - జూబ్లీహిల్స్ ఏసీపీకి కేసీఆర్ లేఖ

### మొదటి పేజి తరువాయి

ఈసారి తప్పకుండా విచారణకు హాజరు కావాలని సిట్ స్పష్టం చేసింది. ఈ మేరకు నిన్న (శుక్రవారం) రాత్రి 9.30 గంటల సమయంలో నందినగర్ లో నోటీసు ప్రతిని అందించింది. ఈ నేపథ్యంలోనే విచారణకు సంబంధించి ఎలాంటి నిర్ణయం తీసుకోవాలి అనే దానిపై పార్టీ నాయకులు, న్యాయవాదులతో కేసీఆర్ భేటీ అవ్వడం ప్రాధాన్యం సంతరించుకుంది.

### సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్ర విమర్శలు :

నోటీసులను నందినగర్‌లోని కేసీఆర్ నివాసం గోడకు సిట్ అతికించడంపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడు, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మీద ఈ దుర్మార్గపు వైఖరి ఏంటి? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఆయన స్వయంగా తానుంటున్న నివాసం అడ్రస్ తో పోలీసులకు సమాధానం ఇచ్చిన తర్వాత కూడా ఆయన లేని నివాసానికి రాత్రిపూట వచ్చి గోడకు నోటీసులు అతికించి



పైశాచిక ఆనందాన్ని పొందడం దారుణమని అన్నారు. ఇది అహంకారం కాకపోతే మరింకేమిటి! అని కేటీఆర్ మండిపడ్డారు.

పోలీసులకు ఎస్ వోపీపై అవగాహన ఉందా? : 65 సంవత్సరాలు దాటిన వ్యక్తులను వారుంటున్న నివాసం వద్దే విచారించాలనేటువంటి నిబంధనను కూడా పోలీసులు అతిక్రమిస్తున్నారని కేటీఆర్ అసహనం వ్యక్తం చేశారు. అసలు పోలీసులకు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్(ఎస్ వోపీ) మీద అవగాహన ఉందా? అని కేటీఆర్ ప్రశ్నించారు. లేదా సీఎం చేతిలో కీలుబొమ్మల్లా ప్రతిపక్ష నాయకులను వేధించడమే పనా? అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అక్రమ కేసులన్నింటినీ ఛేదిస్తామని ప్రతి తప్పుడు పనిని వెలికితీసి తెలంగాణ ప్రజల ముందు పెడతామని కేటీఆర్ తెలిపారు. సమయం వచ్చినప్పుడు ప్రజాక్షేత్రంలోనే వారికి బుద్ధి చెబుతారని తెలిపారు. ప్రశ్నావళి సిద్ధం : ఒకవేళ కేసీఆర్ విచారణకు హాజరైతే అడగాల్సిన ప్రశ్నావళిని సిట్ ఇప్పటికే సిద్ధం చేసుకున్నట్లుగా సమాచారం. ముఖ్యంగా ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు ప్రభాకర్‌రావు పునర్నియామకానికి సంబంధించిన నోట్ ఫైల్ ఆధారంగా ఆయన్ని ప్రశ్నించే అవకాశం ఉంది. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని రీతిలో విశ్రాంత అధికారిని ఇంటెలిజెన్స్ విభాగానికి ఓఎస్ డీగా నియమించడంలోనే కుట్ర ఉందనే కోణంలో సిట్ దర్యాప్తు ముమ్మరం చేసింది.

## పేషెంట్ల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే మనకు ముఖ్యం - పద్మభూషణ్ గ్రహీత డాక్టర్ నోరి దత్తాత్రేయుడు

**దశాబ్దాలుగా ఆంకాలజీ రంగానికి అనేక సేవలందిస్తున్న ప్రముఖ ఆంకాలజిస్ట్ నోరి దత్తాత్రేయుడు - ‘పద్మభూషణ్’ వరించిన సందర్భంగా ఘనంగా సత్కరించిన సింధు హాస్పిటల్ - సిబ్బందిపై నోరి ప్రశంసలు**

దశాబ్దాలుగా ఆంకాలజీ రంగానికి అనేక సేవలందిస్తున్న ప్రముఖ ఆంకాలజిస్ట్ నోరి దత్తాత్రేయుడిని ఇండియాలోనే అత్యున్నత పౌర పురస్కారం ‘పద్మభూషణ్’ వరించిన సందర్భంగా సింధు హాస్పిటల్స్ ఘనంగా సత్కరించింది. హైదరాబాద్‌లోని సింధు హాస్పిటల్స్ ఆవరణలో శనివారం (జనవరి 31న) కన్నుల పండువగా జరిగిన ఓ కార్యక్రమంలో డాక్టర్ నోరి సుదీర్ఘకాలంగా చేసిన సేవలను సింధు హాస్పిటల్స్‌లోని డాక్టర్లు, పరిశోధకులు పలువురు వైద్యప్రముఖులు ఆయనను ప్రస్తుతించారు. భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఆంకాలజీ రంగంలో చోటు చేసుకున్న పురోగతిని బాధితులకు అందేలా విశేష కృషి చేశారంటూ ప్రశంసించారు. మూడు దశాబ్దాలుగా ఆయనతో ఆత్మీయబంధం ఉంది : ఈ సందర్భంగా సింధు హాస్పిటల్స్ ఛైర్మన్, రాజ్యసభ సభ్యులు డాక్టర్ పార్థసారథి రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ నోరి దత్తాత్రేయుడిని వరించిన పద్మభూషణ్ పురస్కారం మొత్తం వైద్యరంగానికీ, భారతదేశంలోని డాక్టర్లందరికీ దక్కిన అరుదైన గౌరవమ’ని తెలిపారు. ఆ అద్భుతమైన వ్యక్తి తమతో కలిసి పనిచేస్తుండటం తమకూ, తమ కంపెనీకి గర్వకారణమని పేర్కొన్నారు. డాక్టర్ నోరితో తనకు మూడు దశాబ్దాలకు పైబడిన ఆత్మీయబంధం ఉందని, దాదాపు 30 ఏళ్ల కిందట తాను తమ హెటెరో సంస్థను యూఎస్‌లో ప్రారంభించాలనుకున్న నాటి నుంచి తమ స్నేహబంధం అప్రతిహతంగా కొనసాగుతోందంటూ ఈ సందర్భంగా తమ అనుబంధాన్ని డాక్టర్ పార్థసారథి గుర్తు చేసుకున్నారు. డాక్టర్ నోరి దత్తాత్రేయుడు తమ సింధు హాస్పిటల్స్‌కు ప్రధాన సలహాదారుగా పనిచేయడం తమకెంతో గర్వకారణమంటూ ఆయన తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. నోరి హెచ్ఆర్‌డీ బ్రాకీథెరపీలో ఆద్యులు : ప్రపంచవ్యాప్తంగా ఎంతో పేరు పొందిన ‘హెచ్ఆర్‌డీ బ్రాకీథెరపీ’ అంటే హై డోస్‌రేట్ బ్రాకీథెరపీ సర్జరీలో డాక్టర్ నోరి దత్తాత్రేయుడు ఆద్యులు. గర్భాశయ ముఖద్వార (సర్విక్స్) కేన్సర్, మూత్రవిసర్జక వ్యవస్థ (యూరినరీ సిస్టమ్), ఛాతీ, తలమెడ ప్రాంతాల్లో వచ్చే అనేక రకాల కేన్సర్లకు ఈ శస్త్రచికిత్స ద్వారా ఎంతో ప్రభావంతమైన మంచి చికిత్స ప్రక్రియ ఇది. సిబ్బందిపై నోరి ప్రశంసలు : ఈ వేడుకలో డాక్టర్ నోరి దత్తాత్రేయుడు మాట్లాడుతూ మన సంస్థలోని నర్సులు, డాక్టర్లు, ఇతర సహాయ సిబ్బందిని, వారి తరఫున ఆ టీం చేస్తున్న పనిని చూసినప్పుడు నాకు వీళ్లందరూ ఓ హాస్పిటల్ సిబ్బందిలా కాకుండా పేషెంట్లను సంరక్షించే ఆపన్నహస్తాలుగా కనిపిస్తారు. వారికి వ్యాధికీ మధ్య కవచంలా నిలబడి బాధితులను పూర్తిగా కోలుకునేలా చేస్తారు.

# సంపాదకీయం

## సివిల్ సర్వీసుల్లో అగ్నిపరీక్షలు

నేను పదవీ విరమణ చేసి పదిహేనేళ్ళు అయ్యింది. ఈ కాలంలో నాకు బాగా సంతృప్తినిచ్చిన పని సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు అవసరమయిన మార్గదర్శనం చేయడం. ఆ ప్రయత్నాల్లో భాగంగా నేను వాళ్ళకు ప్రధానంగా చేసే సూచన నిజాయితీ, నైతిక ప్రవర్తనల గురించే. ఆకర్షణీయమైన జీతభత్యాలు, సమాజంలో హోదా, గుర్తింపులు మాత్రమే కాదు, మరే ఇతర వృత్తిలో లేని విధంగా ఒక మంచి పని చేసే అవకాశం, అధికారం సివిల్ సర్వీసు ఉద్యోగికి ఎప్పుడూ చేతిలో ఉంటాయి. అఖిల భారత సర్వీసు ప్రాముఖ్యాన్ని మన రాజ్యాంగం మాత్రమే ప్రస్తావించింది. ప్రపంచంలో మరే దేశ రాజ్యాంగంలో కనపడని ప్రత్యేకత ఇది. ఇంత తిరుగులేని ఆకర్షణ, దానికి తోడు పూర్తి భద్రత మీకు అండగా ఉన్నప్పుడు... ఇక భయమెందుకు? ప్రలోభాల కోసం కక్కుర్తి ఎందుకు? అని అడుగుతుంటా ఆ యువతీయువకులను, కాబోయే సివిల్ సర్వీస్ అధికారులని. రాజకీయాలు, అకౌంటెన్సీ, న్యాయ వ్యవహారాలు, వైద్యం, వ్యాపారం, పరిశ్రమలు, వైజ్ఞానిక రంగం... సివిల్స్ మాత్రమే కాదు... ఏ రంగంలో అయినా ఈ రెండు అడ్డంకులూ అనుక్షణం అగ్నిపరీక్షలు పెడుతూనే ఉంటాయి. ఈ సవాళ్ళను అధిగమించే సామర్థ్యం మీరు ప్రదర్శిస్తే... అది మీ వృత్తి జీవితాన్ని ఫలప్రదం చేయడంతో పాటూ సమాజంలో మీకో ఉన్నత స్థానం కల్పిస్తుంది, అని వాళ్ళకి చెబుతూ ఉంటాను. మన దేశం చేసుకున్న అదృష్టం ఏమిటంటే... ప్రతి రంగంలోనూ ఎక్కువ మంది బాగా కష్టపడతారు. నీతి, నిజాయితీతో మెలగుతుంటారు. దేశం పట్ల, ప్రజల పట్ల ప్రేమాభిమానాలతో పనిచేసే వాళ్ళయి ఉంటారు. అదృష్టవశాత్తూ నేను కూడా ఈ కోవకు చెందినవాడిగానే భావించుకుంటా. ప్రలోభాలు, ఒత్తిడులు నా ఉద్యోగ జీవితంలో ఎన్నోసార్లు నాకు అగ్నిపరీక్ష పెట్టాయి. రాష్ట్రపతిగా ఉన్న జ్ఞానీ జైల్‌సింగ్ గుండె ఆపరేషన్ కారణంగా 45 రోజులు విధులకు దూరంగా ఉండాల్సి వచ్చింది. అప్పుడు ఉప రాష్ట్రపతిగా ఉన్న హిదాయతుల్లాని ఆయన స్థానంలో పనిచేయమన్నారు. అంటే రాష్ట్రపతి హోదాలో.. అని హిదాయతుల్లా గారి భావన. (గతంలో ఆయన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్నప్పుడు.. రాష్ట్రపతి పదవికి వి.వి.గిరి రాజీనామాతో ఖాళీ ఏర్పడింది. అప్పుడు హిదాయతుల్లాను తాత్కాలిక రాష్ట్రపతిగా విధులు నిర్వర్తించమన్నారు. తాత్కాలిక రాష్ట్రపతి.. అన్న పదవి రాజ్యాంగంలో ఉండదు అని చెప్పి... రాష్ట్రపతి హోదాలోనే ఆ విధులు నిర్వర్తించారు. దాంతో ఇది కూడా అలాగే అని ఆయన అభిప్రాయపడి ఉండవచ్చు.) అప్పుడు ఆయనకు సెక్రటరీగా ఉన్న నేను దానితో విభేదించాను. గతంలో లాగా ఇప్పుడా పదవి ఖాళీ కాలేదు, కాబట్టి జైల్ సింగ్ తిరిగొచ్చేదాకానే కాబట్టి.. 'రాష్ట్రపతి విధులు నిర్వర్తించే ఉపరాష్ట్రపతి' గానే మీరుంటారు... అని స్పష్టం చేశాను. దానికి ఆయన వెటకారంగా "అంటే నేను వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా డిస్చార్జింగ్ ది డ్యూటీస్ ఆఫ్ ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా... అని రబ్బరు స్టాంపు తయారు చేయించుకుని సంతకాలు పెట్టాలా?" అని అడిగారు. అప్పుడు నేను "జైల్ సింగ్ పదవిలో ఉన్నప్పుడే మీరు కూడా రాష్ట్రపతి హోదాలో ఉండడం.. అంటే ఇద్దరు రాష్ట్రపతులు ఉన్నట్లు కదా.. దానికి రాజ్యాంగం ఒప్పుకోదు కదా!" అని చెప్పి వచ్చేసాను. అప్పుడు లా సెక్రటరీగా ఉన్న పేరిశాస్త్రిని ఉపరాష్ట్రపతి సంప్రదిస్తే.. "ఈ విషయంలో ఈ అధికారి తెలిపిందే కరెక్ట్" అని చెప్పారు. హిదాయతుల్లాకు నా సలహా రుచించకపోవచ్చు. ఆయన నొచ్చుకుని కూడా ఉండవచ్చు. కానీ ఆయనంటే నాకు అపారమైన గౌరవం. ఆయన పండితుడు, పెద్దమనిషి, నిజాయితీపరుడు... అయినా మేం రూల్స్‌కు బందీలం కదా! రేపు చరిత్రకారులు హిదాయతుల్లా వంటి వారిని నిందించకుండా కాపాడవలసిన గురుతర బాధ్యత మామీదే ఉంటుంది కదా! ఒకసారి ముఖ్యమంత్రి చంద్రబాబు పిలిపిస్తే కేంద్ర సర్వీసులో ఉన్న నేను రాష్ట్రానికి తిరిగివచ్చి ప్రధాన కార్యదర్శిగా పదవిని చేపట్టిన మొదటి వారంలోనే.. ఒక చిన్న విషయంపై ఆయనతో ముఖాముఖి తలపడాల్సి వచ్చింది. అలవాటు ప్రకారం ఆయన చాలా విసుగ్గా "మీ హనీమూన్ (పదవి బాధ్యతలు కొత్తదనం) ముగిసింది. ఇక పనిమీద శ్రద్ధపెడితే మంచిది. ఇక్కడ ప్రతిదీ తలాతోక లేకుండా గందరగోళంగా ఉంది" అనడంతో అవాక్కయ్యా, ఆత్మాభిమానం దెబ్బతినడంతో రోషాన్ని నిగ్రహించుకుంటూ "నేనెప్పుడూ చీఫ్ సెక్రటరీ పదవి కావాలని తాపత్రయపడలేదు" అన్నాను. ఆయన ఏడేళ్ళ పదవీకాలంతో పోలిస్తే నేను అక్కడికి వెళ్ళి వారం రోజులు కూడా కాలేదు. అప్పటివరకూ నేనెప్పుడు మా అమ్మానాన్నలతో కానీ, టీచర్ల దగ్గర కూడా ఇలా మాటలు పడలేదు. "ఇప్పటికే నా సర్వీసు 35 ఏళ్ళు పూర్తయింది. మహా అయితే మరో రెండేళ్ళు మిగిలి ఉండేమో. దాన్ని కూడా వదులుకుని హాయిగా... గడచిన సర్వీసుకాలపు జ్ఞాపకాలతో రిటైరయిపోతా. ఇప్పటికిప్పుడే నా రాజీనామా ఇచ్చేస్తా" అని చాలా ప్రశాంతంగానే అయినా విస్పష్టంగా చెప్పి బయటకు వచ్చేశా. ఆయన నొచ్చుకున్నట్లున్నారు. వెంటనే ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి ఎస్వీ ప్రసాద్‌ను నా వెనకే పంపారు. ఆ చర్చలప్పుడు ప్రసాద్ కూడా అక్కడే ఉన్నారు. ప్రసాద్ నాకు సర్దిచెప్పి తిరిగి అక్కడికి తీసుకెళ్ళారు. ఇష్టం లేకపోయినా వెళ్ళా. ముఖ్యమంత్రి చిరునవ్వు నవ్వి, జరిగిన దానికి పశ్చాత్తాప ధోరణిలో.. "నాకు మరో ఉద్దేశం ఏదీ లేదు. ఆ మాటలను నేను మీరనుకున్న అర్థంలో అనలేదు. ఒకవేళ మిమ్మల్ని మనస్తాపానికి గురి చేసి ఉంటే సారీ. వాటిని పట్టించుకోకండి. మీ పని మీరు చేసుకోండి. నా సపోర్టు మీకు ఎంతగా ఉంటుందో మీరే చూస్తారు" అన్నారు. అప్పటికి నేను కూడా చల్లబడ్డా.. అంతకుముందు తొందరపడి నేనలా అతిగా ప్రవర్తించినందుకు నొచ్చుకున్నా. మేం షేక్ హ్యాండ్ ఇచ్చుకున్నాం.

# సుస్థిర ప్రగతికి నవ పద్దు

భారత ఆర్థిక వ్యవస్థకు ఊతాన్నిచ్చే కేంద్ర బడ్జెట్‌ను ఫిబ్రవరి ఒకటిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెడుతున్నారు. వరసగా తొమ్మిదో సారి ఆమె కేంద్ర పద్దును పార్లమెంటు ముందుకు తెస్తున్నారు. ఈ సందర్భంగా బడ్జెట్ ఎలా ఉండాలి, ఎలా ఉంటే బాగుంటుందనే ప్రశ్నలు ఉత్పన్నమవడం సహజంగానే ఆసక్తికరం. అమెరికా అనుసరిస్తున్న సుంకాల విధానం చాలా దేశాల ఆర్థిక వ్యవస్థలను బలహీన పరుస్తోంది. ఇందుకు మన దేశమూ మినహాయింపు కాదు. అమెరికా సుంకాలతో భారత ఎగుమతులు దెబ్బతిన్నాయి. సంప్రదాయ రంగాలైన వస్త్ర పరిశ్రమ, రత్నాలు, ఆభరణాలు, తోలు వస్తువుల ఎగుమతులపై ప్రతికూల ప్రభావం పడింది. వివిధ రంగాల్లో నిరుద్యోగిత పెరిగింది. అమెరికా వాణిజ్యంలో లోటు ఏర్పడింది. వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలతో మన సాగు ఉత్పత్తుల ధరలు పెరిగి, వేరే దేశాలతో పోటీపడలేక పోతున్నాం. రష్యా నుంచి చవకగా చమురు కొనుగోలు చేసుకుని, ఇండియా చాలా విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేసుకుంది. కానీ, రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై భారీగా సుంకాలు విధిస్తామని అమెరికా హెచ్చరించింది. ఇలాంటి పరిస్థితుల్లో అభివృద్ధినే లక్ష్యంగా పెట్టుకుని బడ్జెట్‌ను రూపొందించాల్సి ఉంది. పెరుగుతున్న జనాభా, ప్రపంచ దేశాలు విసురుతున్న ఆర్థిక సవాళ్లను అధిగమించాలంటే మరింత మెరుగైన వృద్ధిరేటును సాధించాలి. ఆర్థిక స్థిరత్వాన్ని కొనసాగించాలి. ఆత్మనిర్భరత లక్ష్యంగా ముందుకు సాగాలి. వృద్ధిపథాన్ని మరింత బలంగా తీర్చిదిద్ది, ప్రపంచంలో భారత ఆర్థిక స్థానాన్ని బలోపేతం చేయాలి. దేశంలో ఆర్థిక అసమానతలు పెరుగుతుండటం ఆందోళనకరం. ఇది ఆర్థిక, సామాజిక, రాజకీయ విషమ పరిణామాలకు దారితీస్తుంది. ఎక్కువ జనాభాకు అభివృద్ధి ఫలాలు అందించేందుకు బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రపంచవ్యాప్తంగా పొంచి ఉన్న ప్రమాదాలనూ పరిగణనలోకి తీసుకోవాలి. సాంకేతికతను, కృత్రిమ మేధను సక్రమంగా ఉపయోగించుకుని కొత్త ఆవిష్కరణల ద్వారా ఉత్పాదకతను పెంచేందుకు దోహదపడాలి. సమూల మార్పులకన్నా సుస్థిరతకే పెద్దపీట వేయాలి. రిజర్వ్ బ్యాంకు గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాటల ప్రకారం ప్రస్తుతం మనం అత్యంత అనుకూలమైన పరిస్థితుల్లో ఉన్నాం. వేగవంతమైన ఆర్థిక వృద్ధి, ద్రవ్యోల్బణం నియంత్రణలో ఉండటం వంటి అనుకూల పరిస్థితులను బలహీనపరచకూడదు.

### సులభతర విధివిధానాలు కావాలి

వ్యవసాయ రంగంలో క్రమబద్ధమైన విధానాన్ని అమలు చేయాలి. సాగు రంగం తక్షణ అవసరాలు, విశాల ఆర్థిక ప్రాధాన్యాల మధ్య సమతౌల్యం నెలకొల్పాలి. ఈ రంగంలో నెలకొన్న ప్రచ్ఛన్న నిరుద్యోగిత సమస్యను వ్యవసాయాధారిత చిన్న, కుటీర పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా పరిష్కరించవచ్చు. గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం ముఖ్యం. దేశంలో దాదాపు ఎనభై శాతంమంది చిన్న రైతులే కావడంతో భూముల ఉత్పాదకత తగ్గి, పెట్టుబడి ఎక్కువ పెట్టాల్సి వస్తోంది. దీంతో సాగు లాభసాటిగా సాగడం లేదు. బడ్జెట్ చిన్న, సన్నకారు రైతులకు ఆదాయం పెంపు హామీ, ఉత్పత్తుల్ని అమ్ముకోవడానికి మార్కెట్‌లో అవకాశాలను, రుణ సౌకర్యాన్ని కల్పించాలి. ఆధునిక సాగు పద్ధతులను ప్రోత్సహించాలి.



సుస్థిర వ్యవసాయ వృద్ధిని సాధించేందుకు ప్రోత్సాహకాలు కల్పించాలి. ప్రతికూల వాతావరణ పరిస్థితులతో పంట దిగుబడి నష్టం వంటి ఆటుపోట్లను ఎదుర్కొనేందుకు మరిన్ని సంస్కరణలను, ప్రోత్సాహకాలను చేర్చాలి. అమెరికా సుంకాల ధాటికి సాగు రంగం కుదేలవకుండా, రైతన్నలను ఆదుకునేందుకు ప్రాధాన్యమివ్వాలి. వ్యవసాయ రంగంలో సౌరవిద్యుత్తు వినియోగం తదితర అంశాలపై దృష్టి సారించాలి. దేశంలో ఉద్యోగం చెయ్యగలిగే వయస్కులు ఎక్కువగా ఉండటం సంతోషకరమే. ఇంతమందికి సరైన ఉపాధి కల్పించడమూ పెద్ద సవాలే. కేవలం బడ్జెట్ కేటాయింపులతోనే ఈ సమస్య తీరదు. ఇందుకు సుస్థిర, వేగవంతమైన ఆర్థిక వృద్ధి అవసరం. ఇలాంటి జటిల సమస్యపై బహుముఖ విధానాల్ని అవలంబించాలి. ఉత్పత్తి రంగానికి చేయూత ఇవ్వాలని ప్రభుత్వం దృఢసంకల్పంతో ఉంది. అదే సమయంలో మూలధన వ్యయాన్ని పెంచాలి. కృత్రిమ మేధను అధికంగా ఉపయోగించాలి. ఆధునిక టెక్నాలజీని శాసించేలా నిపుణులను తయారు చేయాలి. భారతదేశాన్ని ప్రపంచ ఔషధాలయంగా చెబుతారు. బడ్జెట్లో ఈ రంగానికి పన్నుల విరామం ప్రకటించాలి. ముఖ్యంగా పరిశోధన, అభివృద్ధి విభాగంలో ఈ వెసులుబాటు ఇవ్వాలి. పటిష్ఠమైన ట్యాక్స్ క్రెడిట్‌లు, ఔషధ ఆవిష్కరణల్లో ప్రభుత్వం చేయూత ఇవ్వాలని ఈ రంగం ఆశిస్తోంది. స్టార్టప్‌లకూ ఆశించిన ప్రోత్సాహకాలు కల్పించాలి. పెట్టుబడులు తేలికగా లభించాలి. అందుకు సులభతరమైన విధివిధానాలు రూపొందించాలి.

### వనరుల కల్పన ముఖ్యం

గత బడ్జెట్ వేతన మిత్రగా పేరొందింది. ఈసారి కూడా మినహాయింపులు, తగ్గింపులను కొనసాగించాలి. స్టాండర్డ్ డిడక్షన్‌ను పెంచవచ్చు. దీర్ఘకాలిక పెట్టుబడి లాభాలపై మినహాయింపు పరిమితిని రెండు లక్షల రూపాయలకు పెంచే అవకాశముంది. ఆరోగ్య బీమాపై పన్ను తగ్గింపులు ఉండాలి. గృహరుణాల చెల్లింపులపై పన్నులపరంగా కొంత వెసులుబాటు కల్పించాలి. మహిళా శిశు సంక్షేమానికి మరిన్ని కేటాయింపులు అవసరం. అంగన్‌వాడీ, పోషణ, మిషన్ శక్తి, మిషన్ వాత్సల్య పథకాలపై కేటాయింపులు పెంచి, అవి లబ్ధిదారుల ప్రయోజనాల కోసం సక్రమంగా వినియోగమయ్యేలా చూడాలి. విద్యారంగానికి కేటాయింపుల్లో పరిమాణాత్మక మార్పులతోపాటు, గుణాత్మక మార్పులు రావాలి. పాఠశాల స్థాయి నుంచే కృత్రిమ మేధలో ఉత్తమ శిక్షణ కల్పించాలి. బడ్జెట్లో సరైన ప్రోత్సాహకాలు లభిస్తే, ఇండియా కృత్రిమ మేధను ఉపయోగించే ముఖ్య కేంద్రంగా అవతరిస్తుంది. వైద్య, ఆరోగ్యరంగాల్లో మౌలిక సదుపాయాలు పెంచాలి. ఆయుష్మాన్ భారత్ పథకాన్ని విస్తరించాలి. సుస్థిరమైన, పటిష్ఠమైన ఆర్థిక వ్యవస్థను కొనసాగించేందుకు, అన్నిరంగాల్లో కృత్రిమ మేధను వాడేందుకు అవసరమైన వనరుల కల్పన జరగాలి. ఆర్థిక అసమానతలను తగ్గించడమే లక్ష్యంగా, టారిఫ్ గండాలను దృష్టిలో పెట్టుకుని, సుస్థిరమైన, వేగవంతమైన ప్రగతి సాధనకు తాజా బడ్జెట్ బంగారు బాటలు వేస్తుందని ఆశిద్దాం.

# తాటాకు చప్పుళ్లకు తలొగ్గేదా తెలంగాణ!

సముద్రం ఒకరి కాళ్ల ముందు మోకరిల్లి కెరటమెత్తదు. శిఖరం ఒకరికి వంగి సలాం చేయదు. తెలంగాణ ఆత్మగౌరవం ఢిల్లీ తాబేదారులకు, ఆ తాబేదారుల తాటాకు చప్పుళ్లకు తలొగ్గదు. పరిపాలన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు, వెల్లువెత్తుతున్న ప్రజావ్యతిరేకత నుంచి.. పాలకుల భూమాఫియా, 'ఫార్మా'ఫియా,'హైడ్రా'ఫియా, సింగరేణి తదితర కుంభకోణాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు ఒకటి తర్వాత మరొకటిగా గొలుసుకట్టుగా పారిస్తున్న అకృత్యాలకు మొన్న విద్యుత్తు.. నిన్న కాళేశ్వరం.. నేడు ఫోన్‌ట్యాపింగ్ పేర్లు ఏదైతేనేమి తెలంగాణలో ప్రస్తుతం కొనసాగుతున్నది వేధింపులస్వామ్యం. ప్రజాపాలన ముసుగులో కొనసాగుతున్న పగస్వామ్యం. కాంగ్రెస్ పాలనలో చౌకబారు రాజకీయాలకు సాక్ష్యం.. తాజాగా కేసీఆర్‌కు జారీ చేసిన సిట్ నోటీసులు అన్నది జగద్విదితం. గతంలో జస్టిస్ ఘోస్ కమిషన్ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ఆ నివేదిక అసెంబ్లీకి చేరింది. సభలో కాంగ్రెస్ పక్షం ధాం..ధూం అంటూ చిందులు తొక్కింది. కానీ, కొసాకరికి ఏమి తేలింది? అంతా ఉత్తదేనని స్పష్టమైంది. గతంలో విద్యుత్తు కొనుగోళ్లలో అక్రమాలు అంటూ జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డితో కమిషన్ వేశారు. ఆ కమిషన్ అసలు విషయాన్ని పక్కనపెట్టి 'నిర్దేశిత లీకులు' ఇచ్చి అభాసుపాలైంది. దీంతో జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి విచారణకు అసలు అర్హుడే కాదని సుప్రీంకోర్టు తేలుస్తుందనే విషయం గ్రహించి ఆ విచారణ నుంచి ఆయన తప్పుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. తెలంగాణ మొత్తం కేసీఆర్ వెంటే ఉన్నది. కేసీఆర్‌ను టచ్ చేయడం అంటే తెలంగాణ ఆత్మగౌరవాన్ని టచ్ చేయడమే. స్వరాష్ట్రాన్ని సాధించి, తెలంగాణను దేశానికి దిక్సూచిగా నిలిపిన ధీశాలి.. ధిక్కార పిడికిలి కేసీఆర్. సమైక్య పాలనలో ఆరు దశాబ్దాలపాటు తెలంగాణపై యథేచ్ఛగా సాగిన దోపిడీకి తిరిగి ద్వారాలు తెరవాలంటే అందుకు అడ్డుగా ఉన్న కేసీఆర్‌ను, బీఆర్‌ఎస్‌ను కకావికలం చేస్తేకానీ సాధ్యంకాదని నిర్ధారించుకున్న తర్వాత తెలంగాణలో అసత్య పునాదులపై కుట్రల భవంతుల నిర్మాణం శరవేగంగా జరుగుతున్నది. గురువు ఆదేశం.. శిష్యుని ఆచరణ, బడేభాయ్ హుకుం.. చోటేభాయ్ 'జీ హుజూర్'గా సర్వవిధాల తెలంగాణను తమ గుప్పిట పెట్టుకోవాలనే ఎత్తుగడలో భాగంగానే ఒక్కొక్కటిగా పరిణామాలు పురికడుతున్నాయని తెలంగాణలో ప్రతి ఒక్కరికీ తెలిసిపోతున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ప్రజల నోట్లో మట్టి కొట్టి, ఇచ్చిన హామీల అమల్లో విఫలమైంది. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ మోసాలు తెరమీదికి వచ్చినప్పుడల్లా తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు, పాలనా లోపాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రదర్శిస్తున్న టక్కుటమార విద్యల్లో భాగమే విచారణల పేరుతో కేసీఆర్‌కు నోటీసులు. తమకు అవసరమైన ప్రతీసందర్భంలో తాము చేసిన పనులకు ప్రజల దగ్గరి నుంచి మద్దతు రాదని తెలుసుకున్న ప్రతీసారి కాంగ్రెస్ పాలకులు తమకు ఆపద్ధర్మంగా ఎంచుకున్న మార్గమే నోటీసులు, విచారణలు. కాంగ్రెస్ ప్రభుత్వానికి తక్షణం మెడమీద కత్తిలా వేలాడుతున్నది మున్సిపల్ ఎన్నికలు. నిన్నమొన్నటి గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ సర్కార్ సర్వపటాలం కాలికి బలపం కట్టుకొని తిరిగినా బీఆర్‌ఎస్ 40-45 శాతం సర్పంచ్‌లను



గెల్చుకున్నది. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అధికార బలం ఉపయోగించినా ప్రజలు అటువైపు మొగ్గుచూపలేదు. పంచాయతీ ఎన్నికల ఫలితాల ద్వారా ప్రజావ్యతిరేకత స్థాయిలో ఉన్నదో బహిర్గతం కావడంతో కాంగ్రెస్ పార్టీ కంగుతిన్నది.

### కిందపడ్డా తమదే పైచేయి అన్నట్టుగా

పంచాయతీ ఎన్నికల్లో పరాభవానికి గురై చతికిల పడ్డా.. కాంగ్రెస్ పెద్దలు తామే విజయం సాధించాం అంటూ మీడియా సమావేశం పెట్టి మరీ డప్పుకొట్టుకున్నారు. అయితే, ఆ మీడియా సమావేశంలోనే 'నోరు మాట్లాడుతుంటే నొసలు వెక్కిరించింది' అన్నట్టు ఒక్క నేత ముఖంలో కూడా నెత్తురుచుక్క లేనితనాన్ని తెలంగాణ సమాజం గ్రహించింది. అందుకే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను వాయిదావేశారని వేరే చెప్పాల్సిన పనిలేదు. ఇక ఎట్టకేలకు అనివార్యమైన పరిస్థితుల్లో మున్సిపల్ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేయాల్సి వచ్చింది. ఈ ఎన్నికలు పార్టీ గుర్తుతో జరుగుతాయి. పురపోరులో బీఆర్‌ఎస్ ధాటిని తట్టుకోవడం కాంగ్రెస్‌కు అసాధ్యం. కాబట్టి ఆ పార్టీ శ్రేణులను నిలువరించడానికి కుట్రలు ముమ్మరం చేశారు. సిట్ నోటీసులు, విచారణ పేరుతో జిమ్మిక్కులు చేస్తున్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల వేళ డైవర్షన్ రాజకీయాలను డైలీ సీరియల్‌లా నడిపితే తప్ప బీఆర్‌ఎస్‌ను నిలువరించలేమని కాంగ్రెస్ భావించింది. మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్, మాజీ ఎంపీ సంతోష్‌కుమార్‌కు వరుసగా నోటీసులు ఇచ్చి, విచారణ జరిపింది. అయినా కాంగ్రెస్ నేతలు ఆశించిన స్థాయిలో మైలేజ్ రాలేదు. ఇక కేసీఆర్‌ను పిలిచి, బీఆర్‌ఎస్ శ్రేణుల్లో ఆత్మవిశ్వాసం దెబ్బతీయాలనే కుట్రతో సిట్ ఎదుట హాజరు కావాలని పోలీసుల ద్వారా నోటీసులు జారీ చేశారు. రెండేండ్లుగా ప్రతీకార రాజకీయాలతోనే హస్తం పార్టీ పాలకులు పబ్బం గడుపుతున్నారు. చేసిందేమీ లేక, ప్రజల వద్దకు వెళ్లి ఓటు అడిగే ధైర్యంచాలక.. బీఆర్‌ఎస్ నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తూ, నోటీసులు ఇస్తే ప్రజల దృష్టిని మళ్లుతుందని భావించడం అత్యాశ, చిత్తభ్రమ కాకపోతే మరేమిటి? కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందని ఆరోపిస్తూ కాంగ్రెస్ పాలకులు మేడిగడ్డ బరాజ్‌లో కుంగిన రెండు పిల్లర్లపై రాద్ధాంతం చేశారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పినాకి చంద్రఘోష్ నేతృత్వంలో విచారణ కమిషన్ (2024 మార్చిలో) ఏర్పాటు చేశారు. ఆ కమిషన్ అనేక అంశాల్లో టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్‌కు అనుగుణంగా వందలాదిమంది దగ్గరి నుంచి వాంగ్మూలాలు సేకరించింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్వీర్యమైందని ఆరోపిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతినిధులు అసత్య ఆరోపణలు చేస్తూనే వచ్చారు. అప్పుడు ఇచ్చిన నోటీసుల తంతు లాగానే, అది జరిగింది. కాళేశ్వరంలో ఏదేదో జరిగిందని కాంగ్రెస్ నేతలు ఊదరగొట్టారు. బీఆర్‌ఎస్‌లో ఒకరి తర్వాత ఒకరిని వరుసపెట్టి బీఆర్‌కే భవన్‌కు పిలిచారు. అందులో భాగంగా కేసీఆర్‌ను కూడా పిలిచారు. 2025 జూన్‌లో కమిషన్ ముందు కేసీఆర్ హాజరై కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ అనివార్యతలు, ప్రాజెక్టు నిర్మాణం అనంతరం రాష్ట్రంలో మారిన సాగు ముఖచిత్రాన్ని ఆధారాలు, గణాంకాలతోపాటు వివరించారు. ప్రభుత్వానికి జస్టిస్ ఘోస్ కమిషన్ నివేదిక ఇచ్చింది. ఆ నివేదిక అసెంబ్లీకి చేరింది. సభలో కాంగ్రెస్ పక్షం ధాం..ధూం అంటూ చిందులు తొక్కింది. కానీ, కొసాకరికి ఏమి తేలింది? అంతా ఉత్తదేనని స్పష్టమైంది. గతంలో విద్యుత్తు కొనుగోళ్లలో అక్రమాలు జరిగాయంటూ ప్రభుత్వం జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డితో కమిషన్ వేసింది. ఆ కమిషన్ అసలు విషయం పక్కకుపెట్టి 'నిర్దేశిత లీకులు' ఇచ్చి అభాసుపాలైంది. జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి విచారణకు అసలు అర్హుడే కాదని సుప్రీంకోర్టు తేలుస్తుందనే విషయం గ్రహించి, ఆ విచారణ నుంచి ఆయన తప్పుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశం ప్రజలకు అప్పుడే అర్థమైపోయింది. కేసీఆర్, బీఆర్‌ఎస్ నాయకులపై ఉద్దేశపూర్వకంగానే కక్షసాధింపులు జరుగుతున్న సంగతి తెలిసిపోయింది. తాజాగా కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వటం అంటే కాంగ్రెస్ సర్కార్ తన నెత్తిన తాను చేయి పెట్టుకున్నట్టే. రెండేండ్లుగా పెట్టిన కేసుల్లో ఒకదాంట్లోనైనా నిర్దిష్ట ఆరోపణ ఉన్నదా? గాలి ఆరోపణలు చేయడం, సోషల్ మీడియాలో తిప్పడం, విచారణ పేరుతో టైంపాస్ చేయడం మినహా జరిగింది ఏమైనా ఉన్నదా? అంటే ఏమీ లేదని అందరికీ తెలుసు. కానీ కాంగ్రెస్ పాలకులు ఇలా ఎందుకు చేస్తున్నారు? ఏమి ఆశించి చేస్తున్నారు? ఎవరి ప్రయోజానాల కోసం చేస్తున్నారు? ఎవరి ప్రాపకం కోరి చేస్తున్నారో రెండు వారాలుగా జరుగుతున్న పరిణామాలను లోతుగా గమనిస్తే అర్థమవుతూనే ఉన్నది. అయినా, తెలంగాణ ఆత్మగౌరవం..

# ఫార్మా ఒక చెడు మాత్ర

నిజానికి ఒకప్పుడు సినిమాను సమాజానికి అద్దంలా భావించిన రోజులు ఉన్నాయి.. కాలక్రమేణా సినిమా రూపం మారింది. నేటి డిజిటల్ యుగంలో సినిమాలకంటే వెబ్ సిరీస్‌లు కేవలం వినోదానికి మాత్రమే పరిమితం కాకుండా, అవి ప్రజల దృష్టిలోకి చర్చల్లోకి అరుదుగా వచ్చే సామాజిక వాస్తవాలను వెలుగులోకి తీసుకువస్తున్నాయి. ఈ ధోరణిలో మలయాళ వెబ్ సిరీస్ 'ఫార్మా' ఒక ముఖ్యమైన ప్రయత్నం. ఈ సిరీస్‌లో చికిత్స కంటే లాభాలకే ప్రాధాన్యం ఇచ్చే ఔషధ ప్రపంచాన్ని, మానవ ఆరోగ్యం గణాంకాలకే పరిమితమయ్యే దుస్థితిని బలంగా చిత్రించారు..

ఫార్మా ఒక చెడు మాత్ర

నిజానికి ఒకప్పుడు సినిమాను సమాజానికి అద్దంలా భావించిన రోజులు ఉన్నాయి.. కాలక్రమేణా సినిమా రూపం మారింది. నేటి డిజిటల్ యుగంలో సినిమాలకంటే వెబ్ సిరీస్‌లు కేవలం వినోదానికి మాత్రమే పరిమితం కాకుండా, అవి ప్రజల దృష్టిలోకి చర్చల్లోకి అరుదుగా వచ్చే సామాజిక వాస్తవాలను వెలుగులోకి తీసుకువస్తున్నాయి. ఈ ధోరణిలో మలయాళ వెబ్ సిరీస్ 'ఫార్మా' ఒక ముఖ్యమైన ప్రయత్నం. ఈ సిరీస్‌లో చికిత్స కంటే లాభాలకే ప్రాధాన్యం ఇచ్చే ఔషధ ప్రపంచాన్ని, మానవ ఆరోగ్యం గణాంకాలకే పరిమితమయ్యే దుస్థితిని బలంగా చిత్రించారు..

కులం మీద చావుడప్పు కొట్టిన దండోరా..

ఆసుపత్రి ఒకప్పుడు దేవాలయం. ఇప్పుడు కార్పొరేట్ కార్యాలయం.. స్టెతస్కోప్‌లో వినిపించాల్సిన గుండె చప్పుడు ఫైల్స్‌లో మునిగిపోయింది. ప్రిస్క్రిప్షన్‌లో ఉండాల్సిన శ్రద్ధ కమిషన్ శాతాల్లో కలిసిపోయింది. ఫార్మాలో ఈ చేదు మాత్రను మనం మింగుతున్నామా? లేదా మనల్నే మింగేస్తుందా? అన్న ప్రశ్నతో మొదలవుతుంది ఈ సిరీస్.. మధ్యప్రదేశ్‌లో నకిలీ దగ్గు సిరప్ సేవించి 14 మంది పిల్లలు మృతి చెందిన తాజా ఘటన, ఈ సిరీస్‌లో చూపిన అంశాలు వాస్తవ జీవితానికి ఎంత దగ్గరగా ఉన్నాయో గుర్తు చేస్తాయి.

బానిసత్వం నుండి స్వేచ్ఛ కోసం ప్రయాణం..

లాభమనే ఊబిలో చిక్కుకుని..

సినిమాల్లో విలన్ పాత్ర కాలక్రమేణా మారింది. మొదట్లో పెత్తందారు, గ్రామ పెద్దలు, ఆ తర్వాత తుపాకీతో, సూట్ వేసుకుని, ఫైళ్లతో ఉన్న రాజకీయ నాయకులు/వ్యాపార వేత్తలు అయిపోయారు.. చివరికి లాభాల వ్యవస్థ, ఫార్మా రంగం వంటి అంశాలు విలన్ రూపాన్ని మార్చాయి. 'ఫార్మా' సిరీస్‌లో, ఈ నూతన విలన్ల కథను చూపిస్తారు. లాభాల వ్యవస్థే ఇవ్వాళ విలన్. లాభమనే ఊబిలో చిక్కుకుని ప్రజల ప్రాణాల్ని లెక్క చేయని ఫార్మా రంగంపై రూపొందిన సిరీస్ 'ఫార్మా' నేటి డిజిటల్ యుగంలో సినిమాలకంటే వెబ్ సిరీస్‌లు వినోదానికి మాత్రమే పరిమితం కాకుండా, అవి ప్రజల దృష్టిలోకి చర్చల్లోకి అరుదుగా వచ్చే సామాజిక వాస్తవాలను వెలుగులోకి తీసుకువస్తున్నాయి. ఈ ధోరణిలో మలయాళ వెబ్ సిరీస్ 'ఫార్మా' ఒక ముఖ్యమైన ప్రయత్నం. ఇది ఒక వ్యక్తి కథ కాదు. ఇది ఒక వ్యవస్థ జీవచరిత్ర.

త్యాగాల తెలంగాణలో విస్మరించబడుతున్న తెలంగాణ వాదులు..

ప్రేక్షకులను ఆలోచింపజేసే కథ..

వైద్యుడు ఒంటరిగా విలన్ కాదు.. ఫార్మా కంపెనీ ఒంటరిగా రాక్షసం కాదు.. నియంత్రణ సంస్థలు నిర్దోషులు కావు.. కానీ ఎప్పుడూ రోగి మాత్రం బలిపశువు.. ఇక్కడ హీరోలు లేరు.. విజేతలు లేరు. ఉన్నది మౌనంగా పనిచేసే యంత్రం. మందులు, చాలాసార్లు జీవితం మరణం ఈ రెంటి మధ్య సన్నని రేఖను నిర్ణయిస్తాయి. నైతికత కంటే లాభాలకే పెద్దపీట వేయబడే సున్నితమైన అంశాన్ని పరి స్థితిని ఆధారంగా చేసుకుని 'ఫార్మా' ఒక కీలక ప్రశ్నను మన ముందుకు తెస్తుంది. ఔషధ వ్యాపారం నిజంగా నైతికమా?



# హిట్ తో కాదు ఫ్లాప్ తో కలిసొచ్చిందన్న నటి!

సక్సెస్ కంటే వైఫల్యాల నుంచే ఎన్నో విషయాలు నేర్చుకుంటారు. విజయం అనే మత్తు నుంచి గర్వం తలకెక్కుతుంది? అదే వైఫల్యం ఎన్నో విషయాలు అర్ధమయ్యేలా చేస్తుంది. మనిషిలో కసి , పట్టుదలను పెంచుతుంది. తదుపరి తప్పిదాలు దొర్లకుండా జాగ్రత్త పడేలా చేస్తుంది. -మస్తీ 4- ఫ్లాప్ నుంచి ఎల్నాజ్ నౌరోజీ ఎన్నో విషయాలు తెలుసుకున్నట్లు తెలిపింది. భారీ అంచనాల మధ్య బాలీవుడ్ చిత్రం -మస్తీ 4- రిలీజ్ అయినా వాటిని అందుకోవడంలో విఫలమైంది. కానీ నటిగా తనను తాను మరింత మెరుగు పరుచుకోవడానికి ఆ వైఫల్యం ఎంతో దోహదం చేసిందంది. ూశ్రీంశీ =ఖుం - రోషన్ ధైర్యానికి ఫలితం? ఆ సినిమా ఫలితం ఎలా ఉన్నా? అందులో తాను పోషించిన పాత్రకు మంచి ప్రశంసలు దక్కాయంది. 'కామెడీ సినిమా చేయాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నాను. 'మస్తీ 4' తో ఆ కల తీరిపోయింది. కామెడీ కూడా చేయగలనని ఆ సినిమా నాలో ఉత్సాహాన్ని నింపింది. 'సీక్రెడ్ గేమ్స్', 'అభయ్' లాంటి చిత్రాల్లో సీరియస్ పాత్రలు పోషించాను. -రాణ్నితి-లో ఇంకా సీరియస్ రోల్ పోషించాను. ఈ క్రమంలో -మస్తీ 4- చేసాను. ఈ సినిమా వైఫల్యం చెందిందని బాధ పడుతూ కూర్చోలేదు. ఎందుకంటే సినిమా సక్సెస్ కి ఎన్నో అంశాలు కలిసి రావాలి. ూశ్రీంశీ =ఖుం - గూండాలా ఉన్నాడనే సినిమాల్లో రౌడీ వేషాలు! అలా కుదరనప్పుడు? విజయం సాధించవు. నటిగా తన బాధ్యత నటించడం సక్సెస్ అన్నది ప్రేక్షకులు ఇవ్వాల్సింది. ఫెయిలైంది అన్న బాధ రెండు రోజులుంటుంది. ఆ తర్వాత అంతా మామూలుగానే ఉంటుంది. ఈ సినిమా విషయంలో ట్రోలింగ్ ను ఎంత మాత్రం పట్టించుకోలేదు. ఈ కాలంలో ట్రోలింగ్ అన్నది సహజంగా మారింది. హిట్, ఫ్లాప్స్ తో సంబంధం లేకుండా చిన్న చిన్న విషయాలకే ట్రోలింగ్ జరుగుతుంది. ఇలాంటి నెగిటివిటీని పట్టించుకుంటే జీవితంలో ముందుకు వెళ్లలేం అని చెప్పుకొచ్చింది. ఓటీటీలోనే కాదు అవార్డ్‌లోనూ అదే జోరు -మస్తీ 4- ఫ్లాప్ తో లోపాలను గుర్తించాను. తర్వాత వాటిని ఎలా సరిదిద్దుకోవాలో ఆలోచించి ఓ నిర్ణయం తీసుకు న్నాను. కొన్ని సినిమాలకు ఆడియన్స్ నటీనటులపై నమ్మకంతో వస్తారు. అలాంటి వారిని సంతృప్తి పరచాల్సిన బాధ్యత నాపై అంతే ఉంటుంది. అందుకే తన పాత్ర వరకూ ప్రేక్షకుల్ని ఎప్పుడూ సంతోషంగా థియేటర్ నుంచి పంపించడానికి తన వంతు కృషి చేస్తానంది. ఈ ఇరానియన్ మోడల్ -హలో చార్లీ- సినిమాతో బాలీవుడ్ లో లాంచ్ అయింది. ఆ తర్వాత -జగ్ జగ్ జీయో-, -రాష్ట్ర కవచ్ ఓం- లాంటి చిత్రాల్లో నటించింది. మరాఠీ, పంజాబీ చిత్రాల్లోనూ నటించింది. టెలివిజన్ పైనా తనదైన ముద్ర వేసింది. -డెవిల్ :ది బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్- అనే తెలుగు సినిమాలోనూ నటించింది.



# మిస్టరీ కుక్కలతో వృద్ధురాలు.. నెట్‌ఫ్లిక్స్ లో ఈ సినిమా చూశారా?

**ఇక కథ విషయానికి వస్తే.. కేరళ, కర్ణాటక బోర్డర్ లోని ఒక దట్టమైన అడవిలో ఒక వృద్ధురాలు ఒంటరిగా ఉంటుంది.**

ఈ మధ్య కాలంలో చిన్న సినిమాలు బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి వండర్స్ క్రియేట్ చేస్తున్నాయో చూస్తూనే ఉన్నాం. కంటెంట్ ఉంటే చాలు బడ్జెట్ తో పనిలేదని నిరూపిస్తున్నాయి. సరిగ్గా ఇలాంటి కోవలోకే వస్తుంది మలయాళ చిత్రం 'ఎకో'. కేవలం 5 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కిన ఈ సినిమా ఏకంగా 50 కోట్లు వసూలు చేసిందట. ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్ లో తెలుగులో స్ట్రీమ్ అవుతున్న ఈ సినిమా గురించి సోషల్ మీడియాలో ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. 'కిష్కింధకాండం' లాంటి మిస్టరీ థ్రిల్లర్ ను అందించిన దింజిత్ అయ్యతన్ ఈ సినిమాకు దర్శకత్వం వహించారు. మలయాళ సినిమాలు ఇష్టపడే వారికి ఈయన మేకింగ్ స్టైల్ మీద ఒక ఐడియా ఉంటుంది. ఈసారి కూడా అలాంటి ఒక డిఫరెంట్ కాన్సెప్ట్ తోనే వచ్చారు. అడవి నేపథ్యంలో సాగే ఈ కథలో మనం ఊహించని ట్విస్టులు ఉంటాయని చూసిన వారు చెబుతున్నారు. రొటీన్ ఫార్మాట్ కు దూరంగా సాగే కథనం దీని ప్రత్యేకత. రోషన్ ధైర్యానికి ఫలితం? ఇక కథ విషయానికి వస్తే.. కేరళ, కర్ణాటక బోర్డర్ లోని ఒక దట్టమైన అడవిలో ఒక వృద్ధురాలు ఒంటరిగా ఉంటుంది. ఆమెకు తోడుగా కొన్ని భయంకరమైన కుక్కలు ఉంటాయి. తప్పించుకు తిరుగుతున్న ఆమె భర్త కోసం పోలీసులు వెతుకుతుంటారు. అసలు ఆ బామ్మ అక్కడ ఎందుకుంది, ఆ కుక్కల వెనుక ఉన్న మిస్టరీ ఏంటి అనేది ఆసక్తికరంగా ఉంటుంది. లైన్ సింపుల్ గా అనిపించినా ట్రీట్ మెంట్ కొత్తగా ఉందని అంటున్నారు. సినిమా చూసిన ఆడియన్స్ నుంచి వినిపిస్తున్న ప్రధానమైన పాజిటివ్ పాయింట్ క్లైమాక్స్. చివరి అరగంట సినిమాకు ప్రాణం పోసిందని అంటున్నారు. ముఖ్యంగా కుక్కలకు సంబంధించిన సన్నివేశాలు భయాన్ని పుట్టిస్తాయని, ఆ సౌండ్ డిజైన్ కూడా బాగుందని కామెంట్స్ వినిపిస్తున్నాయి. సస్పెన్స్ ను చివరి వరకు మెయింటైన్ చేయడంలో దర్శకుడు సక్సెస్ అయ్యాడని మెజారిటీ వర్గాల అభిప్రాయం. హిట్ తో కాదు ఫ్లాప్ తో కలిసొచ్చిందన్న నటి! అయితే ప్రతి మలయాళ సినిమాకు ఉండే చిన్న కంప్లైంట్ దీనికి కూడా ఉంది. కథనం చాలా నెమ్మదిగా సాగుతుందని, ఫాస్ట్ పేస్ కోరుకునే వారికి అక్కడక్కడ బోర్ కొట్టే ఛాన్స్ ఉందని అంటున్నారు. క్యారెక్టర్ల ఎస్టాబ్లిష్ మెంట్ కు ఎక్కువ టైమ్ తీసుకోవడం, కొన్ని చోట్ల లాగ్ అనిపించడం మైనస్ గా చెబుతున్నారు. కానీ థ్రిల్లర్ జానర్ ఇష్టపడే వారికి ఈ స్లో నరేషన్ పెద్దగా ఇబ్బంది పెట్టకపోవచ్చు. మొత్తానికి ఎకో ఒక డీసెంట్ సస్పెన్స్ థ్రిల్లర్ అని పబ్లిక్ టాక్. ఎలాంటి అంచనాలు లేకుండా చూస్తే మంచి థ్రిల్ ఇస్తుందని అంటున్నారు. ఫ్యామిలీతో కలిసి చూడదగ్గ క్లీన్ కంటెంట్ కావడం, తెలుగు ఆడియో కూడా అందుబాటులో ఉండటంతో ఈ వీకెండ్ వాచ్ లిస్ట్ లో చేర్చుకోవచ్చు. కమర్షియల్ హంగులు ఆశించకుండా ఒక మంచి మిస్టరీ కథను చూడాలనుకునే వారికి ఇది బెస్ట్ ఆప్షన్.



# బయ్యర్లకు బోయపాటి హామీ ఇచ్చారా?

ఈ నేపథ్యంలో బయ్యర్లు తమ నష్టాల వివరాలు దర్శకుడు బోయపాటి శ్రీనుకు వివరించినట్లు సమాచారం. ఏ ప్రాంతంలో ఎంత పెట్టుబడి పెట్టారు, ఎంత మొత్తం తిరిగి వచ్చింది

టాలీవుడ్ మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను తెరకెక్కించిన అఖండ 2: తాండవం రీసెంట్ గా ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. సీనియర్ హీరో నందమూరి బాలకృష్ణ లీడ్ రోల్ లో నటించిన ఆ సినిమా.. డిసెంబర్ 12వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చింది. బ్లాక్ బస్టర్ హిట్ మూవీ అఖండకు సీక్వెల్ గా రూపొందింది. దీంతో భారీ అంచనాల మధ్య సినిమా రిలీజ్ అయినా.. వాటిని అందుకోలేదని చెప్పాలి. బాలయ్య అభిమానులను మూవీ మెప్పించినా.. కామన్ ఆడియన్స్ కు అంతగా ఆకట్టుకోలేదు. వసూళ్లు మొదట్లో కాస్త స్ట్రాంగ్ గా వచ్చినా.. ఆ తర్వాత డౌన్ అయిపోయాయి. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లోని అనేక చోట్ల సినిమా బ్రేక్ ఈవెన్ టార్గెట్ ను అందుకోలేదు. రోషన్ ధైర్యానికి ఫలితం? కొన్ని చోట్ల 50 శాతం కూడా రికవరీ కూడా అవ్వలేదని సమాచారం. దీంతో అనేక బయ్యర్లు ఇప్పుడు లాస్ జోన్ లో ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు వారంతా బోయపాటి శ్రీను తాజాగా కలిసినట్లు సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అఫీషియల్ గా ఆ విషయం తెలియక పోయినా.. కలవడం మాత్రం నిజమేనని ఇప్పుడు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో బయ్యర్లు తమ నష్టాల వివరాలు దర్శకుడు బోయపాటి శ్రీనుకు వివరించినట్లు సమాచారం. ఏ ప్రాంతంలో ఎంత పెట్టుబడి పెట్టారు, ఎంత మొత్తం తిరిగి వచ్చింది, ఎంత నష్టం మిగిలిందన్న అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారని ప్రచారం జరుగుతోంది. దీనిపై బోయపాటి శ్రీను సానుకూలంగా స్పందించారట. హిట్ తో కాదు ఫ్లాప్ తో కలిసొచ్చిందన్న నటి! తాను చేయగలిగినంత సహాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు సినీ వర్గాల సమాచారం. అంతేకాదు, సినిమా విడుదలకు మద్దతుగా నిలిచిన మ్యాంగో రామ్ తో మాట్లాడాలని బయ్యర్లను కోరినట్లు తెలుస్తోంది. మరికొద్ది రోజుల్లో జీఎస్టీ భాగాన్ని ఇప్పిస్తానని చెప్పారట. బిజినెస్ పరంగా ఆశించిన స్థాయిలో వసూళ్లు రాకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని చెప్పాలి. అయితే కొంతమంది బయ్యర్లు కలిసి ఇప్పుడు మ్యాంగో రామ్ ను కలిసే అవకాశం ఉందని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అయితే ఆ మీట్.. కచ్చితంగా జరుగుతుందా లేదా అన్న విషయంపై అధికారిక సమాచారం మాత్రం లేదు. మ్యాంగో రామ్ ఆ అంశంపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది కూడా ఎవరూ చెప్పలేం. నిజానికి.. అఖండ 2 రిలీజ్ కు ముందు ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. ఆ సమయంలో మ్యాంగో రామ్ రంగంలోకి దిగి సహాయం చేశారు. దీంతో ఆయనకు సినిమా ఆర్థిక వ్యవహారాలపై పూర్తి అవగాహన ఉందన్న ప్రచారంలో ఉంది. ఏ ఏ ప్రాంతాల్లో హక్కులు ఎంతకు అమ్మారో, ఎంత మొత్తాన్ని రికవర్ చేసుకున్నారో, ఎంత నష్టం వాటిల్లిందన్న వివరాలన్నీ ఆయనకు తెలిసి ఉండవచ్చు. అందుకే బయ్యర్లను బోయపాటి

# ఎన్టీఆర్ కోసం నీల్ ఫస్ట్ టైమ్ ఇలా...!



ఎన్టీఆర్ అండ్ నీల్ సినిమాల్లో ఇదొక యాక్షన్ ఎపిక్ అని ప్రచారం జరుగుతోంది. బాలీవుడ్ సీనియర్ స్టార్ అనిల్ కపూర్, మలయాళ స్టార్ టొవినో థామస్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ కథానాయకుడిగా నటిస్తున్న భారీ పాన్ ఇండియా యాక్షన్ థ్రిల్లర్ 'డ్రాగన్'. క్రేజీ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో ఎన్టీఆర్ ఆర్ట్స్‌తో కలిసి మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత భారీ స్థాయిలో ఈ యాక్షన్ డ్రామాని నిర్మిస్తున్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో, హాలీవుడ్ టెక్నీషియన్స్‌తో దీన్ని రూపొందిస్తున్నారు. ఎన్టీఆర్ అండ్ నీల్ సినిమాల్లో ఇదొక యాక్షన్ ఎపిక్ అని ప్రచారం జరుగుతోంది. బాలీవుడ్ సీనియర్ స్టార్ అనిల్ కపూర్, మలయాళ స్టార్ టొవినో థామస్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ూశ్రీంశీ =ఖుం - రోషన్ ధైర్యానికి ఫలితం? కన్నడ బ్యూటీ రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇదొక ఎపిక్ యాక్షన్ సాగా. సున్నితమైన భావోద్వేగాలకు రా అండ్ రస్టిక్ యాక్షన్ సన్నివేశాలని జోడించి దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీలో ఎన్టీఆర్ ఇంత వరకు చేయని, ఊహించని పవర్‌ఫుల్ పాత్రలో బీస్ట్‌గా కనిపిస్తాడని తెలుస్తోంది. ఇక స్టోరీ నేపథ్యం 1969లో చైనా, భూటాన్, ఇండియా గోల్డెన్ ట్రయాంగిల్ సరిహద్దుగా పిలిచే ప్రాంతం చుట్టూ సాగుతుందని ఇన్ సైడ్ టాక్. పీరియాడిక్ ఫిక్షనల్ స్టోరీ నేపథ్యంలో రూపొందుతున్న ఈ మూవీకి సంబంధించిన షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. ూశ్రీంశీ =ఖుం - హిట్ తో కాదు ఫ్లాప్ తో కలిసొచ్చిందన్న నటి! ఎన్టీఆర్ , ప్రశాంత్ నీల్ ల ఫస్ట్ కాంబినేషన్ అనగానే ఈ మూవీపై అంచనాలు తారా స్థాయికి చేరాయి. దానిపై మేకర్స్ ఇప్పటికే క్లారిటీ ఇచ్చారు. ఈ మూవీ ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌లో ఉంటుందని, ఇది ప్రత్యేకమైన స్క్రిప్ట్ అని, ఇంత వరకు ఇండియన్ సినిమాల్లో చూడని యునిక్ స్టోరీ అని, దీనికి ఆకాశమే హద్దు అన్నారు. అంతే కాకుండా ఈ మూవీ ఎలా ఉంటుందన్నది మీ ఊహకు కూడా అందదని, అంచనాలకు మించి ఉంటుందని హైప్ ఇచ్చారు. దానికి ఏమాత్రం తగ్గని స్థాయిలో సినిమా షూటింగ్ జరుగుతున్నట్టుగా తెలుస్తోంది. ూశ్రీంశీ =ఖుం - గూండాలా ఉన్నాడనే సినిమాల్లో రౌడీ వేషాలు! కొంత విరామం తరువాత తిరిగి షూటింగ్ ప్రారంభం అయిన ఈ మూవీ కోసం ఫస్ట్ టైమ్ భారీ స్థాయిలో హైదరాబాద్ పరిసరాల్లో సెట్‌ని నిర్మించి అందులో షూటింగ్ చేస్తున్నారట. ప్రశాంత్ నీల్ సినిమాల్లో భారీ సెట్‌లని నిర్మించడం అనేది చాలా అరుదు. కేజీఎఫ్ నుంచి సలార్ వరకు ఎలాంటి సెట్‌లు వాడకుండా రియల్ లొకేషన్‌లలోనే షూటింగ్ చేశారు. కానీ ఫస్ట్ టైమ్ ఎన్టీఆర్ 'డ్రాగన్' కోసం ప్రత్యేకంగా హైదరాబాద్‌లో సెట్ వేయడం ఆసక్తికరంగా మారింది. తాజాగా నిర్మించిన భారీ సెట్‌లో నెల రోజుల పాటు షూటింగ్ చేయనున్నారట. ూశ్రీంశీ =ఖుం - ఓటీటీలోనే కాదు అవార్డ్‌లోనూ అదే జోరు ఇందులో ఎన్టీఆర్‌పై పలు కీలక ఘట్టాలని షూట్ చేస్తారని ఇన్ సైడ్ టాక్. ప్రశాంత్ నీల్ సినిమాల్లో సెట్ వేయడమే ఫస్ట్ టైమ్ అంటే అది కూడా తెలుగు స్టేట్‌లోని హైదరాబాద్‌లో వేయడం తొలి సారని చెబుతున్నారు. రుక్మిణీ వాసంత్ తో పాటు కయదు లోహర్ కూడా మరో హీరోయిన్‌గా నటించే అవకాశం ఉందని, పవర్‌ఫుల్ క్యారెక్టర్లలో అనిల్ కపూర్, మలయాళ స్టార్ టొవినో థామస్ నటిస్తున్నారని, ఎన్టీఆర్‌పై షూట్ చేసే యాక్షన్ ఘట్టాలు సినిమాకు ప్రధాన హైలైట్‌గా నిలుస్తాయని టాలీవుడ్ వర్గాల్లో వినిపిస్తోంది

# దీపిక బర్త్ డే స్పెషల్.. తెలుగు ఫేవరెట్ హీరో ఎవరంటే?

బాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్గా భారీ పాపులారిటీ అందుకొని.. కెరియర్లో ఒక్కో మెట్టు ఎదుగుతూ నేడు టాప్ మోస్ట్ హీరోయిన్ గా పేరు దక్కించుకుంది దీపికా పదుకొనే. ఈరోజు ఆమె పుట్టిన రోజు. ఈ సందర్భంగా ఆమెకు సంబంధించిన కొన్ని విషయాలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. 2006లో ఇంద్రజిత్ లంకేష్ దర్శకత్వం వహించిన కన్నడ సినిమా 'ఐశ్వర్య' ద్వారా సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. ఈ సినిమా తెలుగు చిత్రం మన్మథుడుకి రీమేక్. ఇందులో ఉపేంద్ర హీరోగా నటించారు. ఈ సినిమా కమర్షియల్ గా మంచి విజయం సాధించింది. ూశ్రీంశీ =ఖుం - రోషన్ ధైర్యానికి ఫలితం? ఇక తర్వాత 2007లో ఓం శాంతి ఓం అనే సినిమా ద్వారా బాలీవుడ్ సినీ రంగ ప్రవేశం చేసింది. అక్కడ తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకున్న ఈమె.. ఏకంగా మూడు ఫిలింఫేర్ అవార్డులు దక్కించుకుంది. ఇకపోతే బాలీవుడ్ లో స్టార్ హీరోయిన్గా పేరు దక్కించుకోవడమే కాకుండా అత్యధిక రెమ్యూనరేషన్ తీసుకుంటున్న హీరోయిన్గా కూడా పేరు సంపాదించింది. ప్రస్తుతం ఒక్కో చిత్రానికి 15 నుండి 20 కోట్లు తీసుకుంటున్న ఈమె బాలీవుడ్ లోనే కాదు తెలుగులో కూడా సినిమాలు చేస్తోంది. హిట్ తో కాదు ఫ్లాప్ తో కలిసొచ్చిందన్న నటి! అలా తొలిసారి కల్కి 2898ూుఱ చిత్రంలో కనిపించింది. అక్కడ తన అద్భుతమైన నటనతో యాక్షన్ పర్ఫామెన్స్ తో అందరి దృష్టిని ఆకర్షించింది దీపికా పదుకొనే. ప్రస్తుతం అల్లు అర్జున్ హీరోగా ప్రముఖ కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో వస్తున్న ూూ 22 ఞూ6 అనే సినిమాలో నటిస్తోంది. హాలీవుడ్ వీఎఫ్ఎక్స్ సంస్థలు ఈ సినిమా కోసం పనిచేస్తున్నాయి. సన్ పిక్చర్స్ బ్యానర్ పై కళానిధి మారన్ భారీ బడ్జెట్లో నిర్మిస్తున్న ఈ చిత్రంలో దీపికా పదుకొనే హీరోయిన్గా నటిస్తోంది. గూండాలా ఉన్నాడనే సినిమాల్లో రౌడీ వేషాలు! ఇదిలా ఉండగా ప్రస్తుతం తెలుగు సినిమాలలో అవకాశాలు అందుకుంటున్న ఈమెకు.. తెలుగులో ఉన్న స్టార్ హీరోలు అందరి కంటే ఆ హీరో అంటే చాలా ఇష్టమని చెప్పుకొచ్చింది. అసలు విషయంలోకి వెళ్తే.. అర్జున్ కపూర్ హీరోగా, దీపికా పదుకొనే హీరోయిన్గా హోమీ అదాజానియా దర్శకత్వంలో వచ్చిన చిత్రం ఫైండింగ్ ఫెనీ. ఈ సినిమా ప్రమోషన్ కోసం హైదరాబాద్ కి వచ్చిన ఈమె టాలీవుడ్ లో తన ఫేవరెట్ హీరో గురించి చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచింది ఆమె మాట్లాడుతూ.." తెలుగులో నాకు ఇష్టమైన హీరో మహేష్ బాబు. తెలుగు సినిమాలలో నటించాలని నేను గతంలో చాలా ఎదురు చూశాను. కానీ ఇప్పుడు అవకాశాలు వస్తున్నా.. నాకు సమయం లేక నటించడం లేదు అంటూ చెప్పుకొచ్చింది. అయితే ఇప్పుడు మాత్రం వరుసగా తెలుగులో అవకాశాలు అందుకోవడమే కాకుండా అందులో నటిస్తూ అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది దీపిక పదుకొనే. ఇక దీపికా పదుకొనేకి మహేష్ బాబు ఇష్టమని తెలియడంతో అటు మహేష్ బాబు అభిమానులు కూడా



## ఫిబ్రవరి నెలలో 30, 30(ఎ) పోలీస్ యాక్ట్ అమలు...

### శాంతి భద్రతల పరిరక్షణకు ఎస్పీ హెల్త్ హెచ్చరిక...



మెదక్//జనవరి 31ఆకాంక్ష : జిల్లాలో శాంతి భద్రతలను కాపాడే దిశగా ఫిబ్రవరి 1 నుండి 28 వరకు మెదక్ జిల్లాలో 30, 30(ఎ) పోలీస్ యాక్ట్ 1861 అమల్లో ఉండనుందని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు తెలిపారు. ఈ మేరకు, పోలీసులు ముందస్తు అనుమతి లేకుండా ఏవిధమైన ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. అలాగే ప్రజల ఆస్తులు, ప్రభుత్వ ఆస్తులు నష్టం కలిగించే చట్టవ్యతిరేక చర్యలు, అశాంతి సృష్టించే ప్రయత్నాలను ఎలాంటి పరిస్థితుల్లోనూ సహించవద్దని హెచ్చరించారు. శాంతి భద్రతల నిర్వహణలో ఎవరికైనా విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసుల చర్యలకు సహకరించాలని ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు విజ్ఞప్తి చేశారు. ఈ విధంగా ఫిబ్రవరి నెలలో మెదక్ జిల్లా సురక్షిత, క్రమశిక్షణతో ఉండేలా పోలీసులు పర్యవేక్షణ నిర్వహించనున్నారు.

## చిల్డ్రన్ హోమ్ సందర్శనలో చిన్నారుల భవిష్యత్ సంకల్పం....



నాగర్ కర్నూల్//జనవరి 31ఆకాంక్ష : రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో, జిల్లా న్యాయ సేవ చైర్మన్ మరియు సెక్రెటరీ గారి ఆదేశాల మేరకు నగర్ కర్నూల్ పట్టణంలోని జ్ఞాన వాస్తవల్య మందిరం చిల్డ్రన్ హోమ్ ను శ్రీ శ్రీరామ్ ఆర్య, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సందర్శించారు. చిల్డ్రన్ హోమ్ లో చిన్నారులతో సానుకూలంగా మాట్లాడిన ఆయన, వారి ఆరోగ్యం, విద్య, జీవన ప్రమాణాలు ఎలా ఉన్నాయో తెలుసుకున్నారు. మెనూ ప్రకారం వారికి ఆహారం అందిస్తున్నారో లేదో అడిగి వారి భోజన పరిస్థితిని పరిశీలించారు. చిన్నారులు పాడిన పాటలను ఆసక్తిగా విని, వారిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంలో శ్రీ శ్రీరామ్ ఆర్య మాట్లాడుతూ జీవితంలో విద్యార్థి దశ అత్యంత కీలకమైనది. అందరూ చక్కగా చదివి జీవితంలో గొప్ప స్థాయికి చేరుకోవాలి. ఏమైనా సహాయం అవసరం అయితే మా సంస్థ తరఫున సహాయ సహకారాలను అందిస్తాం“ అని చెప్పారు. చిన్నారుల ఆనందం కోసం బిస్కెట్ ప్యాకెట్లు కూడా పంపిణీ చేయబడింది. ఈ కార్యక్రమంలో చిల్డ్రన్ హోమ్ నిర్వాహకులు, చిన్నారులు సానుకూలంగా పాల్గొన్నారు. ఈ సందర్శన కార్యక్రమం చిన్నారుల భవిష్యత్ సంకల్పాన్ని బలపరిచి, వారి ఉత్సాహాన్ని మరింత పెంచింది

## పిప్రి గ్రామంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు...

ఆదిలాబాద్//జనవరి 31ఆకాంక్ష : సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పోలీసులు ఎల్లవేళలా ప్రజల కోసం అందుబాటులో ఉంటారని బోథ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గురుస్వామి అన్నారు. ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల పరిధిలోని పిప్రి గ్రామంలో శుక్రవారం సైబర్ నేరాలపై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోథ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గురుస్వామి, బజార్ హత్నూర్ ఎస్ఐ సంజయ్ పాల్గొని ప్రజలకు సైబర్ భద్రతపై కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇటీవల నకిలీ వెబ్‌సైట్లు, సోషల్ మీడియాలో వస్తున్న అనుమానాస్పద లింకుల కారణంగా అనేక మంది మోసాలకు గురవుతున్నారని తెలిపారు. అపరిచితుల నుంచి వచ్చే లింకులను క్లిక్ చేయకూడదని, వ్యక్తిగత వివరాలు, బ్యాంకింగ్ సమాచారం ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ పంచుకోవద్దని హెచ్చరించారు. బలమైన పాస్‌వర్డ్‌లను ఉపయోగించడంతో పాటు వాటిని తరచూ మార్చుకోవాలని సూచించారు. సైబర్ నేరానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు డయల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. వెంటనే పోలీసులకు సమాచారం అందిస్తే నష్టాన్ని తగ్గించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈమెయిల్‌లు, మెసేజ్‌ల ద్వారా వచ్చే ఆఫర్లు, లాటరీలు, బహుమతుల పేరుతో చేసే మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ అవగాహన సదస్సులో సర్పంచ్ కృష్ణకాంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మురళీ మోహన్, మాజీ సర్పంచ్ కవితా రాఘన్ రెడ్డి, ఏనుగు లక్ష్మారెడ్డి, అడెల్లు, పోలీసు సిబ్బంది మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా భద్రతను పెంపొందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

## సీపీఆర్‌పై.. అవగాహన అవసరం!

నేటి సమాజంలో హార్ట్ అటాక్ అనేది వృద్ధులకు మాత్రమే పరిమితమైన సమస్య కాదు. యువత, మధ్య వయసువారు, పిల్లలు కూడా అకస్మాత్తుగా గుండెపోటుకు గురవుతున్న ఘటనలు రోజురోజుకు పెరుగుతున్నాయి.. ఇది కేవలం వైద్య సమస్య కాదు. ఇది ఒక సామాజిక అత్యవసర సమస్యగా మారింది. వైద్య నిపుణులు చెప్పే దాని ప్రకారం హార్ట్ అటాక్ వచ్చిన వెంటనే సరైన సమయంలో సీపీఆర్ (కార్డియో పల్మనరీ రెసస్కిటేషన్) చేయగలిగితే ప్రాణాలు కాపాడే అవకాశాలు చాలా ఎక్కువ..

### సీపీఆర్‌పై.. అవగాహన అవసరం!

నేటి సమాజంలో హార్ట్ అటాక్ అనేది వృద్ధులకు మాత్రమే పరిమితమైన సమస్య కాదు. యువత, మధ్య వయసువారు, పిల్లలు కూడా అకస్మాత్తుగా గుండెపోటుకు గురవుతున్న ఘటనలు రోజురోజుకు పెరుగుతున్నాయి.. ఇది కేవలం వైద్య సమస్య కాదు. ఇది ఒక సామాజిక అత్యవసర సమస్యగా మారింది. వైద్య నిపుణులు చెప్పే దాని ప్రకారం హార్ట్ అటాక్ వచ్చిన వెంటనే సరైన సమయంలో సీపీఆర్ (కార్డియో పల్మనరీ రెసస్కిటేషన్) చేయగలిగితే ప్రాణాలు కాపాడే అవకాశాలు చాలా ఎక్కువ..

### ఇంత బాధ్యతా రాహిత్యమా

సీపీఆర్ అనేది గుండెపోటు లేదా శ్వాస ఆగిపోయిన అత్య వసర స్థితిలో ప్రాణాలను రక్షించే ప్రాథమిక వైద్య ప్రక్రియ కానీ దురదృష్టవశాత్తు, మన సమాజంలో సీపీఆర్‌పై అవగాహన చాలా తక్కువగా ఉంది. ఎవరైనా కుప్పకూలినప్పుడు ప్రజలు సహాయం చేయకుండా భయంతో, అయోమయంలో నిలబడిపోతున్నారు. కొందరు వీడియోలు తీయడంలో నిమగ్నమవు తున్నారు. మరికొందరు ‘ఏం చేయాలో తెలియదు’ అంటూ విలువైన నిమిషాలను వృథా చేస్తున్నారు.. ఈ నిర్లక్ష్యమే అనేక ప్రాణ నష్టాలకు కారణమవుతోంది.

### గోల్డెన్ అవర్.. ప్రాణరక్షణ సమయం..

హార్ట్ అటాక్ తర్వాత మొదటి ఒక గంటను వైద్యులు “గోల్డెన్ అవర్”గా పేర్కొంటారు. ఈ కీలక సమయంలో సీపీఆర్ ప్రారంభమైతే, వెంటనే హాస్పిటల్‌కు తరలిస్తే, బాధితుడు మళ్లీ సాధా రణ జీవితానికి చేరుకునే అవకాశముంది. కానీ అవగాహన లేనందున ఆ గోల్డెన్ అవర్ మన చేతుల మధ్యనే జారిపోతోంది. సీపీఆర్ అవసరం కేవలం హార్ట్ అటాక్‌లకే పరిమితం కాదు.. వైద్య నిపుణుల ప్రకారం, కరెంట్ షాక్ తగిలి వ్యక్తి స్పృహ కోల్పోయి శ్వాస ఆగిపోయిన పరిస్థితిలో, పరిసరాలు సురక్షితంగా ఉన్నట్లయితే సీపీఆర్ చేయవచ్చు.. అయితే ముందుగా విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిపివేయడం అత్యంత ముఖ్యం.

### సీపీఆర్ ఎలా చేయాలి..

ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన ముఖ్యమైన స్టెప్స్. ఎవరైనా అకస్మాత్తుగా కుప్పకూలితే ఈ విధంగా చేయాలి. స్పందన ఉందా లేదా చూడాలి. వ్యక్తిని పిలిచి, భుజాన్ని మెల్లగా కదిలించి స్పందిస్తున్నాడా చూడాలి. శ్వాస ఉందా లేదా పరిశీలించాలి. ఛాతీ కదులుతోందా శ్వాస వస్తోందా..? లేకపోతే వెంటనే చర్య తీసుకోవాలి. వెంటనే అంబులెన్స్‌కు ఫోన్ చేయాలి.. ఇది అత్యంత కీలకమైన దశ. ఛాతిపై ఒత్తిడి ఇవ్వాలి. బాధితుడిని సమానంగా ఉన్న నేలపై పడుకోబెట్టాలి. ఛాతి మధ్యభాగంపై రెండు చేతులు ఉంచి నిమిషానికి సుమారు 100120 సార్లు 56 సెం.మీ లోతుగా ఒత్తిడి ఇస్తూ ఆపకుండా కొనసాగించాలి. శ్వాస ఇచ్చే పద్ధతి తెలిసి ఉంటే మాత్రమే ఇవ్వాలి.. తెలియని వారు కేవలం ఛాతి ఒత్తిడినే కొనసాగించినా సరిపోతుంది.

అవగాహన ఉద్యమంగా మారాలి!

ఇక్కడ ప్రభుత్వ వ్యవస్థ బాధ్యత మరింత అవసరం. పోలీస్ శాఖ, ఆరోగ్య శాఖ కలిసి సీపీఆర్‌పై విస్తృత అవగాహన కార్య క్రమాలు చేపట్టాలి.. పాఠశాలలు, కళాశాలలు, గ్రామ సభలు, బస్టాండ్‌లు, కార్యాలయాలు వంటి ప్రజలు ఎక్కువగా చేరే ప్రాంతాల్లో ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వాలి. సీపీఆర్ అనేది డాక్టర్లకే కాదు, ప్రతి సాధారణ పౌరుడికీ తెలిసి ఉండాల్సిన మౌలిక జీవన నైపుణ్యంగా మారాలి. ఇది ఖర్చుతో కూడిన కార్యక్రమం కాదు. కానీ దీని వల్ల లభించే ఫలితం అమూల్యమైనది ఒక మనిషి ప్రాణం. ప్రభుత్వం మాత్రమే కాదు.. మీడియా, స్వచ్ఛంద సంస్థలు, ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్తలు అందరూ

## మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లలో ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమం...

### కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచనలు..



నాగర్ కర్నూల్//జనవరి 31ఆకాంక్ష : మున్సిపల్ ఎన్నికలను పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రిసైడింగ్ మరియు అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు ఎన్నికల విధుల్లో సొంత ఆలోచనలను వినియోగించకుండా, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ విధులు నిర్వర్తించాలని కలెక్టర్ స్పష్టంగా సూచించారు. ఎన్నికల పద్ధతులన్నీ అవగాహనతో, బాధ్యతాయుతంగా అమలు చేయాలని, పోలింగ్ సమయంలో ఎలాంటి నిర్లక్ష్యం జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, క్రమశిక్షణ తప్పనిసరి అని, ఎదురయ్యే వివిధ పరిస్థితులను ముందస్తు ప్రణాళికతో సమర్థవంతంగా ఎదుర్కోవాలని అధికారులకు సూచనలు అందించారు. పోలింగ్ ఏర్పాట్లు, ఓటింగ్ యంత్రాల సీల్ చేయడం, అవసరమైన పత్రాలను భద్రంగా స్ట్రాంగ్ రూమ్‌లో తరలించడం వంటి కీలక బాధ్యతలను ప్రతి అధికారి జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. శిక్షణలో మాస్టర్ ట్రైనర్ డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్ సుమారుగా అన్ని విధులపై అవగాహన కల్పించారు. కలెక్టర్ అదనపు కలెక్టర్ దేవ, డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ విజయ్ సింహ తదితరులతో కలిసి శిక్షణ కార్యక్రమాన్ని నేరుగా పర్యవేక్షించారు. కలెక్టర్ బాదావత్ సంతోష్ వెల్లడించిన ప్రకారం, ఫిబ్రవరి 8న రెండో విడత శిక్షణ తరగతులు మున్సిపాలిటీలలో నిర్వహించబడతాయి. ఎన్నికల రోజులలో అధికారులు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు సమయానికి చేరుకొని పోలింగ్ కేంద్రాలను సక్రమంగా ఏర్పాటు చేయడం, ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభించి సాయంత్రం 5 గంటల వరకు సజావుగా నిర్వహించడం మున్సిపల్ ఎన్నికల విజయానికి కీలకం అని అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో అధికారులకు ఎదురైన సమస్యలు మున్సిపల్ ఎన్నికల్లో పునరావృత్తం కాకుండా అన్ని అవసరమైన వసతులను కల్పించాలని కలెక్టర్ సూచించారు. అలాగే, విజయవంతంగా ఎన్నికలు నిర్వహించిన పిఓలు, ఓపిఓలను అభినందిస్తూ, రాబోయే మున్సిపల్ ఎన్నికలు కూడా సమర్థవంతంగా, విజయవంతంగా జరిగేలా కృషి చేయాలని కోరారు.

## సమగ్ర ఓటరు జాబితా రూపకల్పనకు బూత్ స్థాయి అధికారులతో ప్రత్యేక చర్యలు...



నాగర్‌కర్నూల్, జనవరి 31ఆకాంక్ష : జిల్లాలో సమగ్ర ఓటరు జాబితా రూపకల్పనను పకడ్బందీగా చేపట్టి, ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను ఫిబ్రవరి చివరి నాటికి వంద శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. రానున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమానికి అనుగుణంగా అన్ని చర్యలు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. శనివారం హైదరాబాదు నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అదనపు కలెక్టర్ అమరేందర్‌తో కలిసి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్లకు సూచించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ దృష్ట్యా బూత్ స్థాయి అధికారులను సమర్థంగా వినియోగించుకొని, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ నిర్దిష్ట గడువులోగా మ్యాపింగ్ పూర్తి చేయాలని తెలిపారు. రాజకీయ పార్టీల నుంచి బూత్ స్థాయి ప్రతినిధులను ఏర్పాటు చేసి సమిష్టిగా పని చేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ, జిల్లాలోని నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ నియోజకవర్గాలకు సంబంధించి ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమ పురోగతిని గణాంకాల ఆధారంగా సమీక్షించినట్లు తెలిపారు. ఆర్డీవోలు, తహసీల్దారులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, నిర్ణీత గడువులోగా సవరణ పనులు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఓటరు జాబితాలో డూప్లికేట్ ఎంట్రీలు, సమాన వివరాలు, బ్లర్ ఫోటోలు, చిన్న ఫోటోలు, అనుచిత ఫోటోలు వంటి లోపాలను గుర్తించి సరిదిద్దడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో స్వీకరించిన దరఖాస్తులు, చేర్పులు, సవరణలు, తొలగింపులు, నవీకరణల వివరాలను క్షేత్రస్థాయిలో ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోజువారీగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో పురోగతి నమోదు కావాలని, మ్యాపింగ్‌తో పాటు ఓటరు జాబితాలోని బ్లర్ లేదా అనుచిత ఫోటోగ్రాఫ్‌లను గుర్తించి ఫారం8 ద్వారా అసలైన ఫోటోలు సేకరించి నవీకరించాలని సూచించారు. ఈ మొత్తం ప్రక్రియను ఫిబ్రవరి చివరి లోగా పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. అమరేందర్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రవికుమార్, అచ్చంపేట ఆర్డీవో యాదగిరి తదితర అధికారులు పాల్గొన్నారు.

## పదో తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యం....



నాగర్‌కర్నూల్///జనవరి 31ఆకాంక్ష : పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లా ప్రతిష్టను రాష్ట్రస్థాయిలో మరింత పెంచాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ స్పష్టం చేశారు. మార్చి 14 నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకుని రానున్న 40 రోజులు ప్రణాళికాబద్ధంగా సమిష్టిగా కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రతి పాఠశాల వంద శాతం ఉత్తీర్ణత సాధించాలనే లక్ష్యంతో బోధన ఉండాలని, ఆ దిశగా నోడల్ అధికారులు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ అమరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్‌కుమార్‌తో కలిసి కలెక్టర్ పదో తరగతి విద్యా బోధన, ప్రత్యేక తరగతుల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మండల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, రెసిడెన్షియల్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, కేజీబీవీల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు. పరీక్ష సమయంలో కాలపరిమితిని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు సమాధానాలు సమయానికి రాయగలిగేలా ప్రతిరోజూ కొంత సమయం చిన్నచిన్న పరీక్షలు నిర్వహించి సన్నద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. గణితం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, ఆంగ్లం వంటి కీలక సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ప్రతి పాఠశాల తమ విద్యార్థుల స్థితిగతులను విశ్లేషించి ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. పదో తరగతి విద్యార్థుల కోసం అవసరమైన అన్ని పాఠ్యాంశాలు బోధించే ఉపాధ్యాయులు పాఠశాలలో అందుబాటులో ఉండాలని, ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు తప్పనిసరిగా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని పదో తరగతి విద్యార్థులకు అవసరమైన అల్పాహారం అందించేలా చర్యలు తీసుకోవాలని కూడా అధికారులకు సూచించారు. విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఆయా సబ్జెక్టు ఉపాధ్యాయులు పూర్తి స్థాయిలో సన్నద్ధతతో బోధన చేయాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థి ఫలితాలపై ఉపాధ్యాయులు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులను బహుమతులతో పాటు సన్మానించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని రకాల పాఠశాలల్లో చదివే విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలనే లక్ష్యంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రైవేట్ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులు ఫెయిల్ అయితే ఆయా పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. పదో తరగతి ఫలితాల పెంపుదల కోసం నలుగురు నోడల్ అధికారులను నియమించినట్లు వెల్లడించారు. అలాగే అన్ని పాఠశాలల్లో ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్లు అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్‌కు సూచించారు. డొమెస్టిక్ కనెక్షన్ల విషయంలో ఎల్పీజీ డీలర్లతో సమావేశం నిర్వహించి పాఠశాలలకు ఒకే రకమైన ధర అమలయ్యేలా చూడాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచడంతో పాటు మూత్రశాలలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో విద్యాభివృద్ధికి మండల స్థాయి అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని, విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. కేజీబీవీలు, భవిత కేంద్రాల్లో అవసరమైన సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో నోడల్ అధికారి కురుమయ్య, ఏసీజీ రాజశేఖర్ రావు, సెక్టోరల్ అధికారులు కిరణ్ కుమార్, వెంకటయ్య, నూరుద్దీన్, షర్ఫుద్దీన్‌తో పాటు ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కులం మీద చావుడప్పు కొట్టిన దండోరా..

ఎన్నోయేండ్లుగా తెలుగు సినిమా ఆధిపత్య కులాల చేతిలోనే తన వెండితెర రంగులను విరజిమ్ముతున్న దనే లోక పలుకులు లేకపోలేదు.. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడిన కుల-వర్గాలను ఉద్దేశించి తమిళ-మళయాలి, బెంగాలీ వంటి సినిమాలు నేరుగా తెలుగులో కూడా వస్తాయా!? అనుకునే సమయంలోనే డైరెక్టర్ కరుణ కుమార్ పలాస 1978 సినిమాతో మనకున్న సందేహాలను తొలిచే ప్రయత్నం చేసిండు.

కులం మీద చావుడప్పు కొట్టిన దండోరా..

ఎన్నోయేండ్లుగా తెలుగు సినిమా ఆధిపత్య కులాల చేతిలోనే తన వెండితెర రంగులను విరజిమ్ముతున్న దనే లోక పలుకులు లేకపోలేదు.. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడిన కుల-వర్గాలను ఉద్దేశించి తమిళ-మళయాలి, బెంగాలీ వంటి సినిమాలు నేరుగా తెలుగులో కూడా వస్తాయా!? అనుకునే సమయంలోనే డైరెక్టర్ కరుణ కుమార్ పలాస 1978 సినిమాతో మనకున్న సందేహాలను తొలిచే ప్రయత్నం చేసిండు. ఇదే తరహాలో ఇప్పుడు దండోరా-2025 మరింత నేరుగా కులంమీద చావుడప్పు కొట్టిందనే చెప్పుకోవాలి. నేరుగా చెప్పాలంటే చాటింపుకు మరొక రూపమే దండోరా.. తెలుగులో 1993లో ఆర్. నారాయణ మూర్తి దండోరా పేరు మీద సినిమా తీసినప్పుడు పిచ్చి సారా లేదా గుడుంబా మీద ఒక బలమైన తిరుగుబాటును లేవనెత్తిన వైనం మూడున్నర దశాబ్దాల కిందట మనం చూసినదే. ఆ సమయంలో ఈ సినిమా ఎంతో హిట్‌గా నిలబడింది. ఇప్పుడు మనం చెప్పుకుంటున్న దండోరా 2025 సినిమా కూడా ఒక అద్భుతమైన చరిత్రనే..

నటించలేదు.. జీవించేశారు..

తొడలు బాదుకునే దగ్గర నుండి ముసలి స్టెప్పులు వేసే నేటి వరకు వచ్చిన తెలుగు సినిమా మధ్యలో ఒక ‘స్వయంకృషి‘ వృత్తిపరంగానే కన్పించి కార్పొరేట్ స్థాయికి ఎదిగిన వర్గమే కన్పిస్తుంది గానీ ఇక్కడ కుల వివక్షతను నేరుగా చూపలేదు కె.విశ్వనాథ్. కానీ మురళీకాంత్ మాత్రం నేరుగా కులం ఎంతటి విషంతో నిండివుందో అది సాగించే దమనకాండ ఎంతకు దారితీస్తుందో చాలా ధైర్యంగా తెరకెక్కించారు.. ఈ సినిమాలో శివాజీ, నవదీప్, నందు, మహిళా యాక్టర్స్ ఎవరికివారే జీవించిర్రు తమ నటనలో.

కులపిచ్చి బాడ్కావుల మొఖాన ఊసి...

ఇంతగొప్ప సినిమాను కనపడనివ్వకుండా శివాజీ- అనసూయ బట్టల పంచాయతీ మాటున బలే తెల్విగా ప్రవర్తించింది కుల మీడియా, ఆధిపత్య సినిమా ప్రపంచం. తమిళనాడు తరహాలో ఇలాంటి సినిమాలు తీసే డైరెక్టర్ మనకు ఇపుడిపుడే రావడం చాలా సంతోషం.. రేపటి సినిమా భవిష్యత్తు కూడా వీరిదే! నవదీప్ దళిత వర్గాల నుండి ఎన్నికైన సర్పంచ్. నిజంగా ఊళ్లల్లో ఇట్లనే ఉంటరు.. ఊరిని కాదని ఆధిపత్య కులాన్ని దాటుకోని ఏ నిర్ణయం తీసుకోకుండా! కానీ ఈయన హావభావాలు మొత్తం కుల పిచ్చి బాడ్కావుల మొఖాన ఊసినట్లుగానే ఉంటయ్! కుల పిచ్చితో ఊగిపోయిన శివాజీ చివరకు అదే కులంతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటాడు.. ఎందుకంటే ఈయన కూతురు సుజాత చనిపోయాక చేసిన తప్పులు తెలుసు కోని మార్పు చెందుతాడు. అయితే కులం ఇప్పుడు ఈయన మీద కుల పరువు పడగ విప్పుతుంది.

మత్తు దిగేందుకు సమయం పట్టింది!

తన(శివాజీ) కూతుర్ని ప్రేమించిన దళిత యువకుడిని శివాజీ కులం తరపునోళ్లు చంపేసిన కొంతకాలానికి కోర్టులో కేసు జడ్జిమెంట్ సమయం వస్తుంది అప్పుడు న్యాయమూర్తి శివాజీతో ‘ఏమయ్య పెద్దమనిషి ఇన్నేండ్లకు నీకు తప్పు చేశామని అన్పించిందా? అంటాడు అప్పుడు దోషిగా బోనులో నిలబడిన శివాజీ ‘కల్లుమత్తు కాదు గదా సార్ రాత్రి తాగితే పొద్దున్నే దిగిపోవడానికి.. ఇది కులం మత్తులో చేసింది అందుకే కొంత సమయం పట్టింది’ అని అంటాడు. నిజమే ఈ దేశంలో ఎంతోమంది కులం పేరిట సాగించే దమనకాండలో చివరకు ఏదో ఒక క్షణంలో పశ్చాత్తాపం చెందాల్సిందే కానీ ఈ సమయానికే జీవితం ముగిసిపోవచ్చు. మన దౌర్భాగ్యం ఏమిటంటే ఇలా కులం పేరిట సాగే ఎన్నో హత్యలకు మీడియా పెట్టిన పేరు కూడా పరువు హత్యలని ఇది కూడా ఒక కుట్ర. పరువుకు కులానికి సంబంధమే లేదు.. శివాజీ చేరదీసిన ఒక వ్యభిచారిణి కూతురు ఈ సినిమాకు నిజమైన హీరో అని మాత్రం కచ్చితంగా చెప్పొచ్చు. ఎందుకు ఆ పాపనే హీరో అనేది మాత్రం సినిమా చూస్తేనే తెలుస్తోంది!

చదువు లేదా రాజకీయం చెయ్!

డైరెక్టర్, బుద్ధుడిని పూలే - అంబేద్కర్ అలాగే దళిత సాహిత్యాన్ని బాగా చదివినోడేమో అనిపిస్తుంది ఈ సినిమా చూసినంతసేపు.. ఏ జాతులైతే తమ హక్కుల కోసం పోరాటాలు చేయవో అలాంటి జాతులు చరిత్రలో కనుమరుగై పోతాయనే బాబాసాహెబ్ అంబేద్కర్ మాటలు చాలా స్పష్టంగా విన్పిస్తూ కన్పిస్తాయి ఈ సినిమాలో.. సీనియర్ నటులు, దర్శకుడైన దేవి ప్రసాద్ ఇదే సినిమాలో చెప్పే ఒక డైలాగ్ ఇప్పుడు మన నిజజీవితాలకు ఎంతో అవసరం “చదివితే పిచ్చిపట్టినట్లుగా చదివేయండి. పూలే, ¬

ఆకాంక్ష
ఆదివారం- 01 -ఫిబ్రవరి - 2026

## రైలు కిందపడి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్య...



మేడ్చల్//**జనవరి 31 ఆకాంక్ష :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా చర్లపల్లి పరిధిలోని ఘట్‌కేసర్‌చర్లపల్లి రైల్వే స్టేషన్ల మధ్య ఎంఎంటిఎస్ డౌన్‌లైన్‌పై తెల్లవారుజామున హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు నిర్ధారించారు. బోడుప్పల్ హరితహారం కాలనీకి చెందిన సురేందర్ రెడ్డి, ఆయన భార్య పి. విజయ, కుమార్తె పి. చేతన రెడ్డిగా మృతులను గుర్తించారు. తెల్లవారుజామున రైలు వెళ్లిన అనంతరం పట్టాలపై మూడు మృతదేహాలు కనిపించడంతో స్థానికులు రైల్వే అధికారులకు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న జీఆర్పీ, స్థానిక పోలీసులు పరిశీలన చేపట్టి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.ప్రాథమిక సమాచారం మేరకు ఇది ఆత్మహత్య ఘటనగా భావిస్తున్నప్పటికీ, పూర్తి వివరాలు పోస్టుమార్టం నివేదికలు, కుటుంబ సభ్యుల వాంగ్మూలాల అనంతరం వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఘటనతో కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



## మరణంలోనూ విడదీయలేని స్నేహం

### రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ప్రాణ మిత్రుల మృతి...



జనగామ//**జనవరి 31 ఆకాంక్ష :** జనగామ జిల్లా పాలకుర్తి మండలం శాతపురం గ్రామానికి చెందిన గన్న ఆనంద్ (యువకుడు) మరియు సూర్యాపేట జిల్లా తిరుమలగిరికి చెందిన రాకేష్ రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ప్రాణ స్నేహం మరణానికీ దాటని విషాద ఘటనగా ఈ ప్రమాదం స్థానికులను కలచివేసింది. రాకేష్ అమ్మమ్మ ఊరు శాతపురం కావడంతో చిన్ననాటి నుంచే అక్కడే పెరిగాడు. అదే గ్రామానికి చెందిన ఆనంద్‌తో అప్పటినుంచే గాఢమైన స్నేహబంధం ఏర్పడింది. చదువు, జీవితం అన్నీ కలిసి సాగించిన వీరిద్దరూ ప్రస్తుతం ఉపాధి నిమిత్తం హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. ఆనంద్ పుట్టినరోజు సందర్భంగా నిన్న స్వగ్రామానికి వచ్చిన ఇద్దరూ, అనంతరం కారులో సమ్మక్కసారలమ్మ జాతరకు వెళ్లి స్నేహితుల మధ్య పుట్టినరోజును ఘనంగా జరుపుకున్నారు.జాతర అనంతరం గ్రామానికి తిరిగివచ్చిన వారు కారు అక్కడే వదిలి, బైక్‌పై హైదరాబాద్‌కు బయలుదేరారు. ఈ క్రమంలో భువనగిరి బ్రిడ్జి వద్ద బైక్ అదుపు తప్పింది. వేగంగా సాగుతున్న బైక్ బ్రిడ్జిపై అదుపు కోల్పోయి ఇద్దరూ కింద పడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాద తీవ్రత అధికంగా ఉండటంతో సహాయక చర్యలకు అవకాశం లేకుండా పోయింది.విషయం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం గది వద్ద ఇరువురి కుటుంబ సభ్యుల ఆర్తనాదాలు హృదయవిదారకంగా మారాయి. ఒక్కసారిగా ఆస్పత్రి ప్రాంగణం శోకసముద్రంగా మారింది. ప్రాణ మిత్రులైన యువకులు ఒకే ప్రమాదంలో మృతి చెందడంతో శాతపురం, తిరుమలగిరి గ్రామాల్లో తీవ్ర విషాదం నెలకొంది. కలిసి పుట్టినరోజు జరుపుకున్న స్నేహితులు కలిసి అంతిమ ప్రయాణానికి వెళ్లడం స్థానికులను కన్నీళ్ల పర్యంతం చేసింది. గ్రామమంతా మౌనంగా మారి, ఇళ్లల్లో విషాదఛాయలు అలముకున్నాయి

## మున్సిపల్ ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థులను గెలిపించాలి..

### ఎస్. వీరయ్య...



గోదావరిఖని//**జనవరి 31 ఆకాంక్ష :** గోదావరిఖని పట్టణంలోని శ్రామిక భవన్ సీపీఎం కార్యాలయంలో సీపీఎం జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్. వీరయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో సీపీఎం తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించాలని రామగుండం మున్సిపల్ ప్రజలను కోరారు.దశాబ్దాలుగా మున్సిపల్ ఎన్నికలను రాజకీయ పార్టీలు తమ స్వప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నాయే తప్ప ప్రజల సమస్యల పరిష్కారంపై నిజాయితీగా పని చేయడం లేదని ఎస్. వీరయ్య విమర్శించారు. దీంతో రాజకీయ సమస్యలే ముందుకొస్తున్నాయని, ప్రజా సమస్యలు పక్కకు నెట్టబడుతున్నాయని అన్నారు. స్థానిక సంస్థలు ప్రజల సమస్యలను పరిష్కరించడంలో వెనుకబడ్డాయని పేర్కొన్నారు.పశ్చిమ బెంగాల్, కేరళ రాష్ట్రాల్లో వామపక్ష ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తున్న తీరును గమనించిన అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ ఆ అనుభవాలను దేశవ్యాప్తంగా అమలు చేయాలనే ఉద్దేశంతో రాజ్యాంగ సవరణకు శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. 1992లో 74వ రాజ్యాంగ సవరణ ద్వారా మున్సిపాలిటీల వనరులు, అధికారాలు, పాత్రలపై స్పష్టత ఇచ్చారని తెలిపారు. ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఎన్నికలు నిర్వహించాల్సిందిగా రాజ్యాంగంలో పేర్కొన్నప్పటికీ, ఎన్నికలు ముగిసిన వెంటనే తిరిగి ఎన్నికలు నిర్వహించాల్సిన పరిస్థితి వచ్చినా రాజకీయ పార్టీలు తమ స్వలాభం కోసం ఆలస్యం చేస్తున్నాయని విమర్శించారు. అనంతరం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య మాట్లాడుతూ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 32వ డివిజన్ నుంచి గిట్ల రమాదేవి, 35వ డివిజన్ నుంచి అనుమాల మహేశ్వరి, 36వ డివిజన్ నుంచి నంది సునీత, 37వ డివిజన్ నుంచి నానుకట్ల క్రాంతిలు సీపీఎం అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని తెలిపారు. ఆయా డివిజన్ల ప్రజలు వీరిని అధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ. ముత్యం రావు, వేల్పుల కుమారస్వామి, జిల్లా నాయకులు తుమ్మల రాజారెడ్డి, బిక్షపతి, సారయ్య, శైలజ, లక్ష్మారెడ్డి, నరహరి తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్మెంట్ అయిన ఏఎస్ఐ తకి ఖాన్‌కు ఘన సన్మానం....



నాగర్ కర్నూల్//**జనవరి 31 ఆకాంక్ష :** నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేసిన ఏఎస్ఐ తకి ఖాన్‌ను జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొని మాట్లాడుతూ, రిటైర్మెంట్ అనేది ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో తప్పని సరిగా వచ్చే దశ అని, ఉద్యోగ కాలంలో సమాజానికి, శాఖకు అందించిన సేవలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. ఏఎస్ఐ తకి ఖాన్ తన సేవా కాలంలో కర్తవ్యనిష్ఠతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించి పోలీస్ శాఖకు మంచి పేరు తెచ్చారని ప్రశంసించారు. రిటైర్మెంట్ అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఆయురారోగ్యాలతో, ఆనందంగా శేష జీవితాన్ని గడపాలని దీవించారు.ఈ సన్మాన కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా అడిషనల్ ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు, నాగర్ కర్నూల్ డీఎస్పీ శ్రీనివాస్, నాగర్ కర్నూల్ సీఐ అశోక్ రెడ్డి, కల్వకుర్తి సీఐ నాగార్జున, ఏవో కృష్ణయ్య, ఎస్పీ టు సిసి బాలరాజు, నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ వెల్ఫేర్ సంఘం అధ్యక్షుడు ఏఎస్ఐ గుణవర్ధన్‌తో పాటు పలువురు అధికారులు, సిబ్బంది హాజరయ్యారు.అదేవిధంగా ఏఎస్ఐ తకి ఖాన్ కుటుంబ సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని జిల్లా పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.

## గెలుపు గుర్రాల ఎంపికపై సర్వేల పేరుతో పార్టీల కసరత్తు...

### రామగుండంలో ముక్కోణ పోటీకి రంగం సిద్ధం...

### బీ ఫామ్ ఇవ్వని పార్టీలపై అభ్యర్థుల తిరుగుబాటు సంకేతాలు....



గోదావరిఖని//**జనవరి 31 ఆకాంక్ష :** రామగుండం కార్పొరేషన్‌తో పాటు పరిసర మూడు మున్సిపాలిటీల్లో నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల్లో ఆశావహుల సంఖ్య అధికంగా ఉండటంతో అభ్యర్థుల ఎంపిక విషయంలో అన్ని పార్టీలు ఆచితూచి అడుగులు వేస్తున్నాయి. నామినేషన్లు దాఖలైనప్పటికీ ఎవరు అధికారిక అభ్యర్థులు అన్నది ఇంకా ఖరారు కాకపోవడంతో ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది.నామినేషన్ గడువు ముగిసినప్పటికీ ఈ నెల మూడో తేదీ వరకు ఉపసంహరణకు అవకాశం ఉండటంతో, ఆ తేదీ వరకు రాజకీయ కదలికలు మరింత ఉత్కంఠభరితంగా కొనసాగనున్నాయి. బీ ఫామ్ సమర్పించిన వారే అధికారికంగా పార్టీ అభ్యర్థులుగా పరిగణించబడతారని ఎన్నికల వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. దీంతో బీ ఫామ్ కోసం నేతల చుట్టూ ఆశావహులు ప్రదక్షిణలు చేయడం సాధారణంగా మారింది.రామగుండం కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో అన్ని పార్టీల నుంచీ గట్టి పోటీ నెలకొంది. ఒకే డివిజన్‌లో మూడు నుంచి ఐదు వరకు నామినేషన్లు దాఖలుకావడంతో పార్టీ పెద్దలకు అభ్యర్థి ఎంపిక కత్తిమీద సాముగా మారింది. గెలుపు అవకాశాలున్న అభ్యర్థులను మాత్రమే బరిలో దింపాలన్న లక్ష్యంతో సర్వేల పేరుతో అంతర్గతంగా అంచనాలు వేసుకుంటున్నట్లు సమాచారం.కాంగ్రెస్ పార్టీలో ఆశావహుల సంఖ్య అధికంగా ఉండటంతో అభ్యర్థుల ఎంపిక తలనొప్పిగా మారిందని పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. బీ ఫామ్ దక్కని వారు స్వతంత్రులుగా లేదా పార్టీకి వ్యతిరేకంగా బరిలోకి దిగేందుకు సిద్ధంగా ఉన్నారన్న ప్రచారం కూడా జోరుగా సాగుతోంది. ఇదే పరిస్థితి బీఆర్ఎస్, బీజేపీల్లోనూ కనిపిస్తోంది. బీఆర్ఎస్ పార్టీలోనూ పలు డివిజన్లలో పోటీ తీవ్రంగా ఉండటంతో గెలుపు గుర్రాల ఎంపికపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు సమాచారం. పార్టీ బలం, స్థానిక సమీకరణలు, వ్యక్తిగత ప్రభావం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని తుది జాబితా సిద్ధం చేస్తున్నారని తెలిసింది. బీజేపీ కూడా ఈసారి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్న లక్ష్యంతో బలమైన అభ్యర్థులను ఎంపిక చేయడంపై దృష్టి సారించింది.మాజీ ఎమ్మెల్సీ కవిత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీతో సంయుక్తంగా పోటీ చేసే అంశం కూడా రాజకీయంగా ఆసక్తికరంగా మారింది. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరఫున కొంతమంది అభ్యర్థులు ఇప్పటికే నామినేషన్లు దాఖలు చేయగా, రామగుండం కార్పొరేషన్‌లో కొన్ని డివిజన్లలో ఈ కూటమి ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.నామినేషన్లు వేసిన ప్రతి ఆశావహుడు తానే పార్టీ అధికారిక అభ్యర్థినన్న ధీమాతో ప్రచారానికి సిద్ధమవుతుండటం మరో విశేషం. అయితే బీ ఫామ్ అందే వరకు ఎవరి భవితవ్యం ఏమిటన్నది స్పష్టత లేని పరిస్థితి నెలకొంది. ఈ అనిశ్చితి కారణంగా ఆశావహుల్లో ఆందోళన, టెన్షన్ మరింత పెరుగుతోంది. మొత్తంగా రామగుండం కార్పొరేషన్ ఎన్నికలు పార్టీలకు ప్రతిష్ఠాత్మకంగా మారడంతో అభ్యర్థుల ఎంపిక విషయంలో చివరి నిమిషం వరకు ఉత్కంఠ కొనసాగనుంది. బీ ఫామ్‌ల పంపిణీతోనే తుది రాజకీయ చిత్రపటం బయట పడనుండగా, అప్పటివరకు నేతల చుట్టూ ప్రదక్షిణలు, రాజకీయ ఒత్తిళ్లు కొనసాగుతాయని స్పష్టంగా కనిపిస్తోంది.

## మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లో వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు మృతి...

### మేడారం జాతర వేళ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో విషాద ఛాయలు..





తెలంగాణ బ్యూరో//**జనవరి 31 ఆకాంక్ష :** మేడారం మహాజాతర సందర్భంగా భక్తుల సందడి, ఆధ్యాత్మిక ఉత్సాహం వెల్లివిరుస్తున్న వేళ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో విషాద ఘటనలు చోటుచేసుకున్నాయి. ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు ప్రాణాలు కోల్పోవడంతో ఆ ప్రాంతాల ప్రజలు దిగ్భ్రాంతికి గురయ్యారు. జాతరకు వెళ్లే క్రమంలో, జాతర అనంతరం ఇంటి దారిలో చోటుచేసుకున్న ఈ ప్రమాదాలు కుటుంబాల్లో తీరని విషాదాన్ని మిగిల్చాయి.ఆసిఫాబాద్ జిల్లా ముత్తంపేట గ్రామానికి చెందిన లక్ష్మి, అక్షిత అనే ఇద్దరు మహిళలు ట్రాక్టర్ ప్రమాదంలో దుర్మరణం



పాలయ్యారు. మేడారం జాతరకు వెళ్లి తిరిగివస్తున్న సమయంలో గ్రామ సమీపంలో ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే తీవ్ర గాయాలపాలైన లక్ష్మి, అక్షిత ప్రాణాలు విడిచారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టినా, అప్పటికే వారు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఒక్కసారిగా జరిగిన ఈ ఘటనతో ముత్తంపేట గ్రామం మొత్తం శోకసంద్రంగా మారింది. కుటుంబ సభ్యుల ఆర్తనాదాలు గ్రామంలో విషాదాన్ని నింపాయి.ఇదే సమయంలో మంచిర్యాల జిల్లాలో మరో రెండు విషాద ఘటనలు చోటుచేసుకున్నాయి. ఇందారం గ్రామానికి చెందిన సుగుణ, భీమారం గ్రామానికి చెందిన శ్రీనివాస్ మేడారం జాతర అనంతరం జంపన్న వాగులో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు మునిగి మృతి చెందారు. జాతర సందర్భంగా లక్షలాది మంది భక్తులు జంపన్నవాగులో పవిత్ర స్నానాలు ఆచరిస్తుంటారు. అయితే నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో పాటు లోతు అంచనా వేయలేకపోవడం వల్ల ప్రమాదం జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. స్నానానికి దిగిన క్రమంలో ఒక్కసారిగా నీటి లోతు పెరగడంతో సుగుణ, శ్రీనివాస్ నీటిలో చిక్కుకుని బయటపడలేకపోయారు. తోటి వారు కాపాడేందుకు ప్రయత్నించినా, ప్రవాహం తీవ్రంగా ఉండటంతో సాధ్యపడలేదు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, రెవెన్యూ అధికారులు ఘటనాస్థలికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. కొంతసేపటి అనంతరం మృతదేహాలను వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతుల కుటుంబాలకు పోలీసులు, స్థానిక ప్రజాప్రతినిధులు సానుభూతి తెలిపారు. జాతర వేళ భక్తులు అప్రమత్తంగా ఉండాలని, నీటి ప్రవాహాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో స్నానాలకు వెళ్లకూడదని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.మేడారం జాతర అనేది గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మహోత్సవం. సమ్మక్కసారలమ్మలను దర్శించుకునేందుకు తెలంగాణతో పాటు పక్క రాష్ట్రాల నుంచి కూడా లక్షలాది మంది భక్తులు తరలివస్తుంటారు. ఇలాంటి సమయంలో జరిగిన ఈ దుర్ఘటనలు జాతర ఆనందాన్ని విషాదంగా మార్చాయి. ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల ప్రజలు ఈ ఘటనలతో తీవ్ర దిగ్భ్రాంతికి గురవుతూ, మృతుల కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు. ప్రభుత్వం నుంచి తగిన సహాయం అందించాలని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.జాతర సందర్భంగా రవాణా, భద్రత, నీటి ప్రవాహాల పర్యవేక్షణ మరింత కట్టుదిట్టంగా ఉండాల్సిన అవసరం ఉందని ఈ ఘటనలు మరోసారి స్పష్టం చేశాయి. ఆనందం, భక్తితో సాగాల్సిన మేడారం జాతర వేళ చోటుచేసుకున్న ఈ విషాదాలు ఆయా గ్రామాల్లో తీరని బాధను మిగిల్చాయి.

## హైదరాబాద్ కోఠిలో సినిమా స్టైల్ దోపిడీ..

### కోఠిలో ఏటీఎం వద్ద దోపిడీ..కాల్పులు..

### రూ.6 లక్షలతో దుండగుల పరారీ....

హైదరాబాద్//**జనవరి 31 ఆకాంక్ష :** హైదరాబాద్ నగరంలోని కోఠి ప్రాంతంలో శనివారం ఉదయం చోటు చేసుకున్న దోపిడీ, కాల్పుల ఘటనను నగర పోలీసులు అత్యంత తీవ్రంగా పరిగణించారు. బహిరంగ ప్రదేశంలో తుపాకీతో బెదిరించి కాల్పులు జరిపి భారీ మొత్తంలో నగదుతో పాటు వాహనాన్ని అపహరించిన ఈ ఘటన నగరంలో కలకలం రేపింది.నిందితులను త్వరితగతిన పట్టుకునేందుకు హైదరాబాద్ నగర పోలీసులు ప్రత్యేక క్రైమ్ బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తును ముమ్మరం చేశారు.ఈ ఘటనకు సంబంధించి సుల్తాన్‌బజార్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నం. 28/2026గా కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 109 (హత్యాయత్నం), 309 (దోపిడీ)తో పాటు ఆయుధ చట్టం1959లోని సెక్షన్ 27 కింద నిందితులపై అభియోగాలు మోపినట్లు వెల్లడించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కేరళ రాష్ట్రం కోజికోడ్‌కు చెందిన శ్రీ రిన్షాద్ పి.వి. (26) ఈ ఘటనలో బాధితుడు. అబ్దుల్ అజీజ్ కుమారుడైన రిన్షాద్ రెడీమేడ్ పిల్లల దుస్తుల వ్యాపారం చేస్తూ ప్రస్తుతం నాంపల్లిలోని జనతా అపార్ట్‌మెంట్స్‌లో నివాసం ఉంటున్నారు. జనవరి 7, 2026న దివాన్ దేవీలో హోల్‌సేల్ స్టాక్ కొనుగోలు నిమిత్తం రూ.6 లక్షల నగదుతో హైదరాబాద్‌కు వచ్చిన ఆయనకు కొనుగోలు కుదరకపోవడంతో ఆ మొత్తాన్ని బ్యాంకులో జమ చేయాలని నిర్ణయించుకున్నారు.దీనిలో భాగంగా జనవరి 31, 2026న ఉదయం సుమారు 7 గంటల సమయంలో తన స్నేహితుడు అమీర్‌కు చెందిన వాహనంపై కోఠి బ్యాంక్ స్ట్రీట్‌లోని ఎస్‌బీఐ ప్రధాన శాఖ ఏటీఎం వద్దకు చేరుకున్నాడు. నగదు జమ చేస్తున్న సమయంలో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు వెనుక నుంచి వచ్చి తుపాకీని కడుపు వద్ద పెట్టి తీవ్రంగా బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. దుండగులు రెండు రౌండ్ల కాల్పులు జరపగా, వాటిలో ఒక గుళ్లి రిన్షాద్ కుడికాలికి తగిలి గాయమైంది. తదుపరి నిందితులు నగదు సంచి, వాహనం తాళంచెవులను బలవంతంగా లాక్కొని బాధితుడి వాహనం (రిజిస్ట్రేషన్ నం. యా 08 ఎచీ 8582)లోనే అక్కడి నుంచి పరారైనట్లు పోలీసులు తెలిపారు. కాల్పుల్లో గాయపడిన రిన్షాద్‌ను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు వెల్లడించారు.సీసీటీవీ దృశ్యాల ఆధారంగా నిందితులు చాదర్‌ఘాట్ సిగ్నల్ మీదుగా నింబోలిఅడ్డా, కాచిగూడ వైపు వెళ్లినట్లు గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం ఒక చోట వాహనాన్ని వదిలివేసి దుస్తులు మార్చుకుని కాచిగూడ చౌరస్తా వైపు కాలినడకన పారిపోయినట్లు ప్రాథమిక విచారణలో తేలినట్లు వెల్లడించారు. ఈ ఘటనపై తక్షణమే స్పందించిన హైదరాబాద్ నగర పోలీసులు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజీల విశ్లేషణ, సాంకేతిక ఆధారాల సేకరణతో పాటు పొరుగు పోలీస్ స్టేషన్ల పరిధిలోని అధికారులతో సమన్వయం చేస్తూ గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. నగరంలో ప్రజల భద్రతే అత్యంత ప్రాధాన్యమని, నిందితులను త్వరలోనే పట్టుకుని కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ ఐపీఎస్ మాట్లాడుతూ అనుమానాస్పద కదలికలు లేదా సమాచారం ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే 'డయల్ 100' ద్వారా పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఆయన భరోసా ఇచ్చారు.

## అర్జీ-1 ఏరియాలో బొగ్గు ఉత్పత్తి 59 శాతం...



గోదావరిఖని//**జనవరి 31 ఆకాంక్ష :** అర్జీ-1 ఏరియాలో జనవరి 2026 మాసానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలలో 59 శాతం సాధించినట్లు అర్జీ1 జనరల్ మేనేజర్ లలిత్‌కుమార్ వెల్లడించారు. జనవరి నెలకు గాను 3,90,912 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా ఉండగా, ఇప్పటివరకు 2,32,332 టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసి 59 శాతం ప్రగతిని సాధించినట్లు ఆయన తెలిపారు.ఉద్యోగులు, అధికారులు సమిష్టిగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలతో పనిచేయడం వల్లే ఈ స్థాయి ఉత్పత్తి సాధ్యమైందని లలిత్‌కుమార్ పేర్కొన్నారు. కార్మికుల శ్రమ, అధికారుల సమన్వయం ఆర్‌జి1 ఏరియాకు బలంగా నిలిచిందని అన్నారు.అదేవిధంగా 202526 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జనవరి 30, 2026 నాటికి 36,93,312 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 31,95,303 టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసి 87 శాతం లక్ష్యాన్ని చేరుకున్నామని ఆయన వివరించారు. మిగిలిన కాలంలో కూడా అదే ఉత్సాహంతో పని చేసి లక్ష్యాలను పూర్తి చేయాలని ఉద్యోగులు, అధికారులకు పిలుపునిచ్చారు.

## హత్నూర్ మండలంలో రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం....



ఆదిలాబాద్//**జనవరి 31 ఆకాంక్ష :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల పరిధిలోని పిప్రి రైతు వేదికలో రైతుల కోసం ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ శాఖ అధికారులు పట్టా పాసుబుక్ కలిగిన ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు.ఆధార్ కార్డు తరహాలోనే ప్రతి రైతుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తయితే 11 అంకెల రైతు ఐడీ నంబర్ జారీ చేయబడుతుందని అధికారులు తెలిపారు. ఈ రైతు ఐడీ వ్యవసాయానికి సంబంధించిన కేంద్ర ప్రభుత్వ పథకాలైన పీఎం కిసాన్, పంట బీమా పథకం తదితర అన్ని సంక్షేమ స్కీములకు ప్రామాణికంగా ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు.ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి రైతులు పట్టాదార్ పాసుబుక్, ఆధార్ కార్డు, ఆధార్‌తో లింక్ అయిన మొబైల్ నంబర్ తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. సమీపంలోని వ్యవసాయ విస్తరణ అధికారి ద్వారా రైతు వేదికలో ఉచితంగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చని, లేకపోతే మీసేవ కేంద్రంలో రూ.15 ఫీజుతో రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి క్రిష్ణపాల్‌తో పాటు రైతులు కిరణ్, మడవి లక్ష్మణ్ చంద్రశేఖర్, సోనాబాయి, కోసుబాయి తదితరులు పాల్గొని రిజిస్ట్రేషన్ ప్రక్రియపై అవగాహన పొందారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ రిజిస్ట్రేషన్ పూర్తిచేసుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు.

## వెలుగొండలో ఇంటింటికి ఆరోగ్య సర్వే...

### కుష్టు వ్యాధిపై గ్రామస్తులకు మెడికల్ విద్యార్థుల అవగాహన కార్యక్రమం...



నాగర్ కర్నూల్//**జనవరి 31 ఆకాంక్ష :** నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల పరిధిలోని వెలుగొండ గ్రామంలో శనివారం ప్రభుత్వ మెడికల్ కళాశాల విద్యార్థులు ఇంటింటా ఆరోగ్య సర్వే నిర్వహించారు. నాగర్ కర్నూల్ ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమాదేవి ఆదేశాల మేరకు 2023 బ్యాచ్‌కు చెందిన మెడికల్ విద్యార్థులు ఈ సర్వే కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని సందర్శించి ప్రజల ఆరోగ్య స్థితిగతులపై సమగ్ర సమాచారం సేకరించారు. దీర్ఘ కాలిక వ్యాధులు, పోషకాహార లోపాలు, పారిశుద్ధ్య పరిస్థితులు, తాగునీటి వనరులు తదితర అంశాలను సర్వేలో నమోదు చేశారు. ప్రజల జీవన విధానం, ఆరోగ్య అలవాట్లపై కూడా వివరాలు సేకరించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమాన్ని కమ్యూనిటీ మెడిసిన్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ ఉమారాణి, డాక్టర్ అరుంధతి పర్యవేక్షించారు. క్షేత్రస్థాయిలో పని చేయడం ద్వారా గ్రామీణ ప్రజల ఆరోగ్య సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలని మెడికల్ విద్యార్థులకు సూచించారు. భవిష్యత్‌లో సమాజానికి సేవ చేసే వైద్యులుగా ఎదగాలంటే ఇలాంటి క్షేత్ర అనుభవాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు.పాఠశాల విద్యార్థులకు డిప్యూటీ పారామెడికల్ అధికారి పి. సుకుమార్ రెడ్డి, మాస్టర్ ఆఫ్ సోషల్ వర్కర్ బాలమ్మ ప్రత్యేకంగా కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించారు. కుష్టు వ్యాధి లక్షణాలు, వ్యాధి సోకే విధానం, నివారణ చర్యలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న ఉచిత చికిత్సలపై వివరించారు. ప్రారంభ దశలో గుర్తిస్తే కుష్టు వ్యాధి పూర్తిగా నయమవుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ వ్యవస్థ బలోపేతమవుతుందని, ఆరోగ్యమే అసలైన సంపద అని వక్తలు పేర్కొన్నారు. గ్రామస్తులు సర్వేకు సహకరించి తమ ఆరోగ్య వివరాలను వెల్లడించడంతో కార్యక్రమం విజయవంతంగా సాగింది.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ భావన, డాక్టర్ అర్చన, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రోహిత్‌తో పాటు మెడికల్ కళాశాల విద్యార్థులు,నాగయ్య, చంద్రశేఖర్ తదితరులు



## ఆదిలాబాద్ జిల్లాకే యూనివర్సిటీ కేటాయించాలి...

### ప్రజావాణిలో సామాజిక కార్యకర్తల డిమాండ్...



ఆదిలాబాద్//**జనవరి 31 ఆకాంక్ష :** ఆదిలాబాద్ జిల్లా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రతిపాదించిన యూనివర్సిటీని నిర్మల్ జిల్లాలో కాకుండా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోనే ఏర్పాటు చేయాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (చీఎ=జ) ప్రతినిధులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం నేరడిగొండ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఈ మేరకు అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా చీఎ=జ ఆదిలాబాద్ జిల్లా వైస్ చైర్మన్ రాథోడ్ సందీప్ మాట్లాడుతూ, ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసీ, గిరిజన, లంబాడా జనాభా అధికంగా ఉండటంతో పాటు వేలాది మంది విద్యార్థులు నివసిస్తున్నారని తెలిపారు. ఉన్నత విద్య కోసం ఇతర జిల్లాలకు వెళ్లాల్సి రావడం వల్ల విద్యార్థులు తీవ్ర ఆర్థిక భారం, రవాణా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల నిర్మల్ జిల్లాలో జరిగిన సభలో యూనివర్సిటీని నిర్మల్‌కు కేటాయిస్తామని ప్రకటించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఆదిలాబాద్ జిల్లా భౌగోళికంగా విస్తీర్ణంగా ఉండటంతో పాటు అభివృద్ధిలో వెనుకబడిన ప్రాంతమని, ఇక్కడే యూనివర్సిటీ ఏర్పాటు చేస్తే విద్యా అభివృద్ధి వేగవంతమవుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే నిర్మల్ జిల్లాకు సమీపంలోని నిజామాబాద్‌లో తెలంగాణ యూనివర్సిటీ అందుబాటులో ఉన్నప్పటికీ, ఆదిలాబాద్ విద్యార్థులకు అది చాలా దూరంగా ఉండటంతో ఖర్చులు పెరుగుతున్నాయని తెలిపారు. గిరిజన విద్యార్థుల డ్రాప్‌అవుట్స్‌ను తగ్గించాలన్నా, సమాన విద్యావకాశాలు కల్పించాలన్నా ఆదిలాబాద్ కేంద్రంగా యూనివర్సిటీ ఏర్పాటు చేయడం అత్యవసరమని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త సాబ్లే సంతోష్, గిరిజన లైవ్ జిల్లా అధ్యక్షుడు జాదవ్ మహేందర్, చీఎ=జ మండల చైర్మన్ నర్సింగ్‌దాస్, కృష్ణ, శ్రీకాంత్, కాంగ్రెస్ కార్యకర్త సోలంకి ప్రశాంత్ పాల్గొన్నారు. అలాగే మాజీ సర్పంచులు, సర్పంచ్ అభ్యర్థులు రాజేందర్, గంగాధర్, జితేందర్, సుశీల్‌తో పాటు విద్యార్థులు జె.శ్రీనివాస్, విగ్నేష్, రాథోడ్ శ్రీనివాస్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాకు న్యాయం చేయాలని, తమ వినతిని ప్రభుత్వం సానుకూలంగా పరిగణలోకి తీసుకోవాలని వారు కోరారు.

## ఆదిలాబాద్ లో ఘనంగా 'రోడ్డు భద్రతా 2ఖ రన్...






ఆదిలాబాద్//**జనవరి 31 ఆకాంక్ష :** రోడ్డు భద్రత మనందరి సమిష్టి బాధ్యతని, రహదారి నిబంధనలు పాటించడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడుకోవచ్చని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శనివారం రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపు వేడుకల సందర్భంగా పట్టణంలో 'రోడ్డు భద్రతా 2ఖ రన్'ను ఘనంగా నిర్వహించారు. ఈ పరుగు స్థానిక ఆర్‌టీఓ కార్యాలయం నుంచి ప్రారంభమై ఇందిరా ప్రియదర్శిని స్టేడియం వరకు కొనసాగింది. రహదారి భద్రతపై నినాదాలతో సాగిన ఈ ప్రదర్శన పట్టణ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం ఇందిరా ప్రియదర్శిని క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, హెల్మెట్ ధరించడం, అతివేగాన్ని నియంత్రించడం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం వంటి సాధారణ జాగ్రత్తలతో ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా లక్షల సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ముఖ్యంగా యువత, విద్యార్థులు రహదారి నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు, బంధుమిత్రులు, పరిసర ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడంలో ముందుండాలని పిలుపునిచ్చారు. నెల రోజుల పాటు రవాణా శాఖ చేపట్టిన రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలు అభినందనీయమని కలెక్టర్ పేర్కొంటూ సంబంధిత అధికారులను ప్రశంసించారు. అనంతరం 2కే రన్‌లో విజేతలకు బహుమతులు, అతిథులకు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఉప రవాణా కమిషనర్ రవీందర్ కుమార్, డివైఎస్ఓ శ్రీనివాస్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి నరేందర్ రాథోడ్, జిల్లా రవాణా అధికారి ఎస్. శ్రీనివాస్, విద్యార్థులు, యువత, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక సత్యనారాయణ వ్రతాలు...

నాగర్‌కర్నూల్//**జనవరి 31 ఆకాంక్ష :** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని రామ్‌నగర్ కాలనీలో ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో మాఘ పౌర్ణమి పురస్కరించుకొని ఆదివారం ఉదయం 10.30 గంటలకు సామూహికంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు. భక్తులందరి పేరిట గోత్రనామాలతో సంకల్పం చెప్పి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. వ్రత కార్యక్రమం అనంతరం తీర్థ, ప్రసాదాలతో పాటు రామాలయ అన్నప్రసాద కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్నం భక్తులందరికీ అన్నప్రసాద పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ పవిత్ర కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

## సీఎం కప్ గ్రామీణ మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం...



నాగర్ కర్నూల్//**జనవరి 31 ఆకాంక్ష :** రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయి క్రీడా కారులను వెలుగు చూడ అవకాశాన్ని కల్పించే ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలు నాగర్ కర్నూల్ మండలంలో శనివారం ప్రారంభమయ్యాయి. జిల్లా పరిషత్ బాలుర పాఠశాల క్రీడా మైదానంలో ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా నాగర్ కర్నూల్ ఎంపీడీవో చెన్నమ్మ ప్రారంభించి, క్రీడాకారులను పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గోవర్ధన్ కూడా పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించారు. మండల స్థాయి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడిన ఎంపీడీవో చెన్నమ్మ, "రూరల్ టు గ్లోబల్" అనే నినాదంతో గ్రామీణ స్థాయిలో ఉన్న ప్రతిభలను గుర్తించి, వారు మండల, తాలూకా, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని సూచించారు. "రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లోని మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తోంది. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని ఆమె అన్నారు. క్రీడా ఉత్సాహంతో మాట్లాడిన ఎస్సై గోవర్ధన్, "తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండవసారి సీఎం కప్ పోటీలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది. గ్రామీణ క్రీడాకారులు ఈ ఆటల్లో పాల్గొని ఉత్తమమైన ప్రదర్శన చేయాలి. సదా ఆటలతో రాణించడం ద్వారా యువత చెడు అలవాట్ల నుండి దూరంగా ఉంటారు, శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుంది, సమాజంలో మంచి పౌరులుగా గుర్తింపు పొందుతారు" అన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు వెంకటయ్య, సామా రమేష్, సుభాషిని, రాజన్ గౌడ్, కృష్ణ, రామన్ గౌడ్, రవి కుమార్, మల్లేష్, అరుణ తదితరులు పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరచారు. అనంతరం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో సమానంగా గెలుపోటములను పొందుతూ, ప్రతిభను ప్రదర్శించడం ఎంతో ముఖ్యమని" తెలిపారు. నాగర్ కర్నూల్ మండలంలో ప్రారంభమైన ఈ సీఎం కప్ క్రీడా పోటీలు గ్రామీణ క్రీడాకారులకు గొప్ప వేదికగా నిలిచే అవకాశం కల్పించనుండి, రాష్ట్ర స్థాయిలో జిల్లా పేరు ప్రతిష్టాత్మకంగా పెంపొందించేందుకు దోహదం చేస్తాయని అధికారులు తెలిపారు.

## నంది వడ్డేమాన్‌లో శని త్రయోదశి మహోత్సవం...

### శనిదోష నివారణకు తిలతైలాభిషేకాలు

### వేలాదిగా తరలివచ్చిన భక్తులు...

నాగర్‌కర్నూల్//**జనవరి 31 ఆకాంక్ష :** నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం నంది వడ్డేమాన్ గ్రామంలో గల ప్రసిద్ధ శ్రీశనేశ్వర స్వామి ఆలయం శని త్రయోదశి సందర్భంగా భక్తజన సంద్రంగా మారింది. శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో మాఘ మాసం శుక్ల పక్ష శని త్రయోదశి శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. శనిగ్రహ దోష నివారణ కోసం భక్తులు ఉదయాన్నే ఆలయానికి తరలివచ్చి తిలతైల అభిషేకాలు నిర్వహించారు. శనిత్రయోదశిని పురస్కరించుకుని శ్రీ శనేశ్వర స్వామికి శ్రీసార్ధాసప్త జేష్టమాత సమేతంగా ప్రత్యేక అలంకరణ చేశారు. ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి ఆధ్వర్యంలో తిలతైలాభిషేకాలు, అర్చనలు, దీపారాధనలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనేశ్వర స్వామిని భక్తిపూర్వకంగా పూజించిన వారికి శనిగ్రహ దోషాలు తొలగి, కోరుకున్న కోరికలు నెరవేరి శుభఫలితాలు లభిస్తాయని తెలిపారు. జన్మరిత్యా, గోచార రిత్యా కలిగే అష్టమశని, అర్థాష్టమశని, ఏలినాటి శని వంటి దోషాలు నివారణకు శనిత్రయోదశి విశేషమని వివరించారు. ఉద్యోగ, వ్యాపార, కుటుంబ, ఆరోగ్య సమస్యలు, కోర్టు కేసులు, శత్రు బాధలు, రుణబాధల నుంచి విముక్తి కల్పించేది శనేశ్వరుని అనుగ్రహమేనని పేర్కొన్నారు. ఈ మాఘ మాసంలో స్వామివారిని కొలిచిన వారికి అత్యధిక ఫలితం లభిస్తుందని, ప్రతి ఒక్కరూ శక్తిమేరకు శనిగ్రహ దోష నివారణ పూజలు చేయాలని సూచించారు. పుష్యమి నక్షత్రం, అమావాస్య వంటి విశేష రోజుల్లో స్వామివారిని దర్శించుకోవడం మరింత ఫలితాన్ని ఇస్తుందని తెలిపారు. శనేశ్వరునికి ప్రీతికరమైన నువ్వుల నూనె, నువ్వులుబెల్లం, జమ్మి ఆకు, నల్లని వస్త్రాలు, నీలిరంగు



జిల్లేడు పూలతో పూజలు చేసి దానం చేయడం ద్వారా స్వామివారి అనుగ్రహం సంపూర్ణంగా లభిస్తుందని అర్చకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు నిర్వహించారు. నందీశ్వర స్వామికి ప్రత్యేక అర్చన పూజలు చేశారు. పరమశివుని పూలమాలలతో విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు వేద ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నప్రసాదం, అల్పాహార ప్రసాదం పంపిణీ చేయగా భక్తులు పెద్ద సంఖ్యలో స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, గ్రామ సర్పంచ్ పి. సుగుణమ్మ, ఆలయ కమిటీ సభ్యులు కేంచే రాజేష్, ప్రభాకరచారి, పుల్లయ్య, అడ్వకేట్ వీరశేఖర్ చారి, శ్రీకాంత్ రెడ్డి, ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతికుమార్, ఉమామహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వనములోకి వెళ్ళిన సమ్మక్క సారలమ్మ.....

### ముగిసిన గోదావరిఖని మినీ సమ్మక్క సారలమ్మ జాతర....

గోదావరిఖని//**జనవరి 31 ఆకాంక్ష :** గోదావరిఖని పట్టణంలో మూడు రోజుల పాటు వైభవంగా నిర్వహించిన మినీ సమ్మక్క సారలమ్మ జాతర శనివారం భక్తుల కన్నీటి వీడ్కోలుతో ముగిసింది. "వెళ్లి రండి సమ్మక్క సారలమ్మ తల్లిడ చల్లగా చూసి మమ్మల్ని కాపాడండి" అంటూ భక్తులు మొక్కులు చెల్లించుకుంటూ అమ్మవారిని వనములోకి పంపించారు. జనంలో నుంచి వనంలోకి బయలు దేరుతున్న సమ్మక్క సారలమ్మ తల్లిని దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులు తరలివచ్చారు. గోదావరి నది ఒడ్డున నిర్వహించిన ఈ జాతర మూడు రోజుల పాటు మినీ మేడారం జాతరను తలపించింది. చుట్టుపక్కల గ్రామాలు, పట్టణాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వ్రతాలు, మొక్కులు,



బోనాలు, నైవేద్యాలతో జాతర ప్రాంగణం భక్తిశ్రద్ధలతో





కిటకిటలాడింది. శనివారం ఉదయం నుంచి అమ్మవారికి చివరి రోజు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. వేదమంత్రోచ్చారణల మధ్య పూజారులు అమ్మవారికి అభిషేకాలు చేసి, హారతులు ఇచ్చారు. అనంతరం సంప్రదాయ రీతిలో అమ్మవారిని వనంలోకి పంపే కార్యక్రమం జరిగింది. ఈ సమయంలో భక్తులు అమ్మవారి విగ్రహాన్ని తాకుతూ కన్నీటితో వీడ్కోలు పలికారు. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పోలీసు శాఖ, దేవస్థాన కమిటీ సమన్వయంతో భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. తాగునీరు, వైద్య సదుపాయాలు, పారిశుధ్య ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క సారలమ్మ ఆలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఈవో కాంతారెడ్డి, పూజా కమిటీ సభ్యులు మొక్క రాజయ్య, ముదారి రామచందర్, మురారి నాగేష్, గుండబోయిన వెంకన్న, గుండబోయిన భూమయ్య, సమ్మక్క సారలమ్మ పీఆర్ఓ పారుపల్లి రాజ్ లింగం తదితరులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో కమిటీ సభ్యులు, వాలంటీర్లు భక్తులకు సేవలందించారు. భక్తుల విశ్వాసంతో ప్రతి సంవత్సరం గోదావరిఖని మినీ సమ్మక్క సారలమ్మ జాతర మరింత వైభవంగా నిర్వహించబడుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అమ్మవారి కృపతో ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని భక్తులు ఆకాంక్షించారు. మూడు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో సాగిన ఈ జాతర శాంతియుతంగా ముగియడంతో గోదావరిఖని పరిసర ప్రాంతాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి...

### ఏఐటీయూసీ, సిఐటీయూ జిల్లా సంఘాల పిలుపు....

నాగర్ కర్నూల్//**జనవరి 31 ఆకాంక్ష :** ఏఐటీయూసీ, సిఐటీయూ నాగర్ కర్నూల్ జిల్లా సంఘాల సదస్సు సిఐటీయూ జిల్లా కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెను కార్మిక వర్గమంతా ఐక్యంగా విజయవంతం చేయాలని సిఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ పిలుపునిచ్చారు. సదస్సులో మాట్లాడిన వారు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కార్మిక వ్యవస్థను విచ్ఛిన్నం చేసేలా ఉన్నాయని విమర్శించారు. దేశంలో పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, పెట్టుబడిదారులకు మేలు చేసే విధంగా ఈ నాలుగు కోడ్స్‌ను రూపొందించారని ఆరోపించారు. కార్మికులు సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కును దెబ్బతీయడం, ఈఎస్ఐ, పీఎఫ్, కనీస వేతనాల వంటి మౌలిక హక్కులకు రక్షణ లేకుండా చేయడం ఈ కోడ్స్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. వెంటనే ఈ లేబర్ కోడ్స్‌ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు అమలు చేయకుండా కార్మికులతో వెట్టి చాకిరీ చేయిస్తున్నారని, కార్మిక వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో వామపక్షాల పోరాట ఫలితంగా సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. గతంలో కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు ఇచ్చిన పథకానికి ఇప్పుడు కేవలం 60 శాతం మాత్రమే ఇస్తామని, మిగిలిన 40 శాతం రాష్ట్రాలు భరించుకోవాలని చెప్పడం పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసే కుట్రేనని అన్నారు. మహాత్మా గాంధీ పేరును తొలగించి 'వీరాంజీ' అనే పేరును తీసుకురావడం ద్వారా కేంద్ర ప్రభుత్వ దృక్పథం




స్పష్టమవుతోందని, గాడ్సే వారసుల పాలన దేశంలో కొనసాగుతోందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బహుళజాతి కంపెనీల లాభాల కోసం జాతీయ విత్తన బిల్లును తీసుకురావడం రైతులకు నష్టకరమని తెలిపారు. అలాగే విద్యుత్ సవరణ బిల్లు ద్వారా రైతులు, గృహ వినియోగదారులకు ఇచ్చే సబ్సిడీలను ఎత్తివేసే ప్రయత్నం జరుగుతోందని, రాష్ట్రాల హక్కులను కేంద్రం హరించేందుకు ఇది దోహదపడుతుందని విమర్శించారు. కార్మిక వ్యవస్థను విచ్ఛిన్నం చేసిన ఏ ప్రభుత్వం కూడా ఎక్కువకాలం అధికారంలో నిలబడలేదని, ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు. కార్మిక వ్యతిరేక విధానాలను తక్షణమే విరమించి, నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని మరోసారి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధనకై ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చిన్న పాగా శ్రీనివాసులు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు కొత్త రామస్వామి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వి. రవీందర్, సిఐటీయూ జిల్లా గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ హమాలి జిల్లా నాయకులు గొర్ల సత్యం, గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ శాఖకు స్ఫూర్తిదాయకం జాకీర్ అలీ సేవలు....

### జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్...

నాగర్‌కర్నూల్ టౌన్ **జనవరి 31 ఆకాంక్ష :** తెలకపల్లి తహసిల్దార్‌గా విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన జాకీర్ అలీ రెవెన్యూ శాఖలో ప్రజలకు నిర్విరామంగా, సుదీర్ఘకాలంగా అందించిన సేవలు ఎంతో స్ఫూర్తి దాయకమని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. శనివారం తెలకపల్లి మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జాకీర్ అలీ పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించగా, ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు జాకీర్ అలీని ఘనంగా సన్మానించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ అనివార్యమని, అయితే రెవెన్యూ శాఖలో సుమారు నలభై సంవత్సరాల పాటు క్రమశిక్షణతో విధులు నిర్వహించి ఉత్తమ ఉద్యోగిగా గుర్తింపు పొందడం గర్వకారణమన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్‌లో ఇరవై సంవత్సరాలు, నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లో పది సంవత్సరాల పాటు కలెక్టరేట్ ఏవోగా, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్‌గా వివిధ హోదాల్లో జాకీర్ అలీ విశేష సేవలు అందించారని తెలిపారు. ముఖ్యంగా కలెక్టరేట్‌లో పనిచేసిన సమయంలో ఎన్నికల నిర్వహణతో పాటు కోర్టు కేసులను సమర్థవంతంగా నిర్వహించి తన ప్రతిభను చాటుకున్నారని కొనియాడారు. రెవెన్యూ శాఖలో సుదీర్ఘకాలం పనిచేసినప్పటికీ ఎలాంటి ఆరోపణలు లేకుండా మచ్చలేని సేవలు అందించడం జాకీర్ అలీని శాఖకు ఆదర్శంగా నిలిపిందన్నారు. తెలకపల్లి తహసిల్దార్‌గా ఏడాదిన్నర కాలంగా పనిచేసిన సమయంలో మండలం నుంచి ఒక్క చిన్న ఫిర్యాదు కూడా తన దృష్టికి రాలేదని కలెక్టర్ పేర్కొన్నారు. జాకీర్ అలీ అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. వారి భవిష్యత్ జీవితం ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో గడవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రిటైర్మెంట్ రిలీవింగ్ ప్రొసీడింగ్స్‌ను కలెక్టర్ జాకీర్ అలీకి




అందజేశారు. అనంతరం శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అమరేందర్, నాగర్‌కర్నూల్ ఆర్డీఓ సురేష్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, నాగర్‌కర్నూల్ తహసిల్దార్ తబితారాణి, స్టేట్ గెజిటెడ్ అధికారుల సంఘం ఉపాధ్యక్షుడు ఖాజా మైనుద్దీన్, జాకీర్ అలీ కుటుంబ సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com